# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY





మరోమారు వైరస్ దాడి..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 24 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 112/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## ఏపీలో యథావిధిగా...

## డీఎస్సీ షెడ్యూల్: సుప్రీంకోర్టు


2


- ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ, టెట్‌కు లైన్ క్లియర్ అయింది
- ఇప్పటికే విడుదలైన డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుంది
- అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం
- ఏవైనా సమస్యలు ఉంటే హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలి
- టెట్, డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ
- ఏపీలో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్
- పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది

## హైదరాబాద్‌లో కరోనా

## కలకలం..!!

- కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు పాజిటివ్
- ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మరోసారి కోరలు చాచింది
- ఇప్పటికే దేశవ్యాప్తంగా వేగంగా కేసులు పెరుగుతున్నాయి
- తాజాగా తెలంగాణలో కొవిడ్ కలకలం రేపింది
- ఈ మాయదారి వైరస్ రూపం మార్చుకుని మరోసారి పౌరులపై దండెత్తింది
- ఏపీలోని విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటవ్‌గా నిర్ధారణైంది
- ఆమె కుటుంబం ఉంటోన్న పరిసరాల్లో శానిటైజేషన్ చేశారు
- పాజిటివ్ కేసు నమోదు కావడంతో ఏపీ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది




ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మరోసారి కోరలు చాచింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా వేగంగా కేసులు పెరుగుతున్నాయి. తాజాగా తెలంగాణలో కొవిడ్ కలకలం రేపింది.

## ఢిల్లీలో వరుస భేటీలతో సీఎం చంద్రబాబు నాయుడు

# బిజీబిజీ..!!





ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా శుక్రవారం పలువురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ అయ్యారు. తొలుత కేంద్ర పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలతో కలిసి సమావేశమయ్యారు. రాష్ట్రంలో సోలార్ ప్రాజెక్టులు, ప్రధాని సూర్యఘర్ పథకం అమలుపై ప్రహ్లాద్ జోషితో చంద్రబాబు చర్చించారు. అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఆర్ పాటిల్‌తో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రానికి చెందిన వివిధ అంశాలపై వారితో చర్చించారు.

### న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సమావేశం సంతృప్తినిచ్చింది

- పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలి
- 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలి
- కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తాం
- హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యం
- 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలి
- రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024-29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్ష్యంగా పెట్టుకుంది
- కేంద్రం సహకరిస్తే ఏపీ పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి ముమ్ముందు మార్గనిర్దేశం చేయగలదు
- ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం


2 లో




**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. కేంద్రమంత్రులతో సీఎం వరుసగా భేటీలు అవుతున్నారు. ఈరోజు (శుక్రవారం) ఉదయం న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్య మంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్య మం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సమావే



శం సంతృప్తినిచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సీడీతో సోలార్ రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. ఈరోజు ఉదయం కేంద్రమంత్రి ప్రహాద్ జోషిని సీఎం చంద్రబాబు కలిశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ

## రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే...

# మా ఉద్దేశం..!!

ఏపీలో జూన్ 12 నుంచి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కింద సన్న బియ్యం అందించనున్నారు

- ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలి...ఆస్తులు బదిలీ కావాల్సి ఉంది
- 25వేల చ.అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ సప్లై భవన్‌ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నాం
- తెలంగాణలో టెక్నాలజీలో జరుగుతోన్న మార్పులను మేం అందుకుంటాం
- కాకినాడ నుంచి ఫిలిప్పిన్స్‌కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం..దానికి అవసరమైన అన్ని సౌకర్యాలపై చర్చించాం
- ఇరు రాష్ట్రాల పౌరసరఫరా విధానాలు, ఉపయోగించే టెక్నాలజీ గురించి చర్చ జరిగింది
- అంతర్రాష్ట్రాల మధ్య ధాన్యం అక్రమ రవాణా కట్టడి గురించి మాట్లాడాం
- ఆస్తుల బదిలీపై కూడా చర్చించాం... రాష్ట్ర విభజనలో సివిల్ సప్లై బిల్డింగ్‌లో సగం ఏపీకి వెళ్లింది
- శాంతి శిఖర అపార్ట్‌మెంట్‌లో 16 ఫ్లాట్స్ ఉన్నాయి. అవి తెలంగాణకే రాబోతున్నాయి
- జూన్ 1 నుంచి భవనం మొత్తం తెలంగాణకు అప్పగించనున్నారు : మంత్రి నాదెండ్ల మనోహర్




ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాలశాఖ భవన్‌లో తెలంగాణ, ఏపీ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్ బేటీ అయ్యారు.

**హైదరాబాద్ :** ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాలశాఖ భవన్‌లో తెలంగాణ, ఏపీ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్ బేటీ అయ్యారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేదే తమ ఉద్దేశమని చెప్పారు. ఏపీలో జూన్ 12 నుంచి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కింద సన్న బియ్యం అందించనున్నట్లు చెప్పారు. "ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలి. ఆస్తులు బదిలీ కావాల్సి ఉంది. 25వేల చ.అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ సప్లై భవన్‌ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నాం. తెలంగాణలో టెక్నాలజీలో జరుగుతోన్న మార్పులను మేం అందుకుంటాం. కాకినాడ నుంచి ఫిలిప్పిన్స్‌కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం. దానికి అవసరమైన అన్ని సౌకర్యాలపై చర్చించాం. రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశం"అని మంత్రి నాదెండ్ల తెలిపారు. నాదెండ్ల ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాసైందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా ఉన్న నాదెండ్లకే ఇవ్వాలన్నారు. "ఇరు రాష్ట్రాల పౌరసరఫరా విధానాలు, ఉపయోగించే టెక్నాలజీ గురించి చర్చ జరిగింది. అంతర్రాష్ట్రాల మధ్య ధాన్యం అక్రమ రవాణా కట్టడి గురించి మాట్లాడాం. ఆస్తుల బదిలీపై కూడా చర్చించాం. రాష్ట్ర విభజనలో సివిల్ సప్లై బిల్డింగ్‌లో సగం ఏపీకి వెళ్లింది. జూన్ 1 నుంచి భవనం మొత్తం తెలంగాణకు అప్పగించనున్నారు. ఇకపై ఆహార, అనుబంధ శాఖలన్నీ ఈ కార్యాలయంలోనే ఉండనున్నాయి. శాంతి శిఖర అపార్ట్‌మెంట్‌లో 16 ఫ్లాట్స్ ఉన్నాయి. అవి తెలంగాణకే రాబోతున్నాయి."అని మంత్రి ఉత్తమ్ తెలిపారు

సూర్య



# ఏపీలో యథావిధిగా డీఎస్సీ షెడ్యూల్: సుప్రీంకోర్టు

**ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ, టెట్‌కు లైన్ క్లియర్ అయింది**
**ఇప్పటికే విడుదలైన డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుంది**
**అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం**
**ఏవైనా సమస్యలు ఉంటే హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలి**
**టెట్, డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ**
**ఏపీలో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది**
జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు



**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ, టెట్‌కు లైన్ క్లియర్ అయింది. ఇప్పటికే విడుదలైన డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ వాయిదా వేయాలని కోరుతూ ఆరుగురు అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. ఏవైనా సమస్యలు ఉంటే హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం సూచించింది. టెట్, డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది. జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

### ఢిల్లీలో వరుస భేటీలతో సీఎం చంద్రబాబు నాయుడు

# బిజీబిజీ..!!

**(మొదటిపేజీ తరువాయి)** గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్‌కు రూ.10,000 చొప్పున 2 కిలోవాట్ల వరకు



అమర్చుకునేలా సబ్సిడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024-29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్ష్యంగా పెట్టుకుందని.. ఇది సామాన్యులకు కూడా సౌరశక్తిని అందుబాటులోకి తీసుకు వస్తుందన్నారు. ప్రతిపాదిత యుటిలిటీ నేతృత్వంలోని రూఫ్‌టాప్ మోడల్ ఏపీ విద్యుత్ కొనుగోలు వ్యయాలను తగ్గించడంతో పాటు, బలహీన వర్గాలకు సాధికారత కల్పిస్తుందని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్రం సహకరిస్తే ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి మున్ముందు మార్గనిర్దేశం చేయగలదని, ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

**కేంద్ర రక్షణ మంత్రితో సమావేశం...** అనంతరం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్ రంగాలలో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సీఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశ్రామిక వృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్సహించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.


# పాక్‌కు షాక్..

### ఎయిర్‌స్పేస్ బ్యాన్ పొడిగించిన భారత్..

**భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై కఠిన చర్యలు కొనసాగిస్తూనే ఉంది. భారత గగనతలంలో దాయాది విమానాల రాకపోకలపై ఉన్న నిషేధాన్ని మరో నెలపాటు పొడిగించింది.**
ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. అయినప్పటికీ, పాకిస్థాన్ దుష్టబుద్ధిని ప్రపంచానికి తేటతెల్లం పనిలో పూర్తిగా నిమగ్నమైంది భారత ప్రభుత్వం. కశ్మీర్, ఉగ్రవాదం రెండూ వేర్వేరు అంశాలని.. ఈ సమస్యలపై ఎవరి మధ్యవర్తిత్వం మాకు అవసరం లేదని ఇప్పటికే ప్రధాని మోదీ తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే. ఉగ్రవాద నిర్మూలనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం దాయాది దేశంపై కఠిన చర్యలు కొనసాగిస్తూనే ఉంది. ఈ క్రమంలోనే భారత పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. భారత గగనతలంలోపాకిస్థాన్ విమానాలపై విధించిన నిషేధాన్ని జూన్ 23వ వరకూ పొడిగించింది. "పాకిస్థాన్ విమానాలకు NOTAMను భారతదేశం ఒక నెల పాటు పొడిగించింది. ఇది 2025 జూన్ 23 వరకు అమలులో ఉంటుంది. పాకిస్థాన్‌లో నమోదైన ACFTలు, సైనిక విమానాలు సహా పాకిస్థాన్ ఎయిర్‌లైన్స్, ఆ దేశ ఆపరేటర్లు నిర్వహించేవైనా, యాజమాన్యం కింద నడిపేవైనా లేదా లీజుకు తీసుకున్న ACFTలకు భారత గగనతలం ఆమోదించదు" అని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# భారత్‌లో ఐఫోన్ల తయారీపై... సంచలన వ్యాఖ్యలు చేసిన ట్రంప్

**తైవాన్ కంపెనీ ఫాక్స్‌కాన్, భారతీయ కంపెనీ టాటా ఎలక్ట్రానిక్స్ భారతదేశంలో ఆపిల్ ఐఫోన్‌లను తయారు చేస్తాయి. జూన్ త్రైమాసికంలో అమెరికాలో అమ్ముడైన ఐఫోన్లలో ఎక్కువ భాగం భారతదేశంలోనే తయారవుతాయని ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ ఇటీవల కంపెనీ త్రైమాసిక ఫలితాల తర్వాత అన్నారు.**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌తో పాటు ఇతర దేశాల్లోలో ఫోన్ల తయారీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ కు మరో హెచ్చరిక చేశారు. అమెరికాలో విక్రయించే ఐఫోన్లు భారతదేశంలో లేదా మరే ఇతర దేశంలో కాకుండా అమెరికాలోనే తయారు కావాలని, లేకుంటే కనీసం 25% సుంకం చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో, అమెరికా అధ్యక్షుడు ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. గత వారం భారతదేశంలో ప్లాంట్ నిర్మించడానికి కుక్ నిర్ణయాన్ని ట్రంప్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. అయితే నిన్న టిమ్ కుక్ తో నాకు కొంచెం ఇబ్బందిగా ఉందని ట్రంప్ అన్నారు. ఆపిల్ భారతదేశం అంతటా ఉత్పత్తి చేస్తున్నారు. మీరు భారతదేశంలో తయారు చేయకూడదని నేను కోరుకుంటున్నాను అని అన్నారు. ఆపిల్ తన ఐఫోన్‌లలో ఎక్కువ భాగాన్ని చైనాలో తయారు చేస్తుంది. అలాగే USలో స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తి లేదు. మార్చి వరకు 12 నెలల్లో ఆపిల్ భారతదేశంలో $22 బిలియన్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది. గత సంవత్సరం కంటే ఉత్పత్తిని దాదాపు 60% పెంచింది.

**ఆ కంపెనీ $2.56 బిలియన్లను పెట్టుబడి:** మీడియా నివేదికల ప్రకారం.. ఆపిల్ కంపెనీ తన దేవనహళ్లి ప్లాంట్‌లో $2.56 బిలియన్లు పెట్టుబడి పెట్టనుంది. ఇది దేవనహళ్లిలోని దొడ్డగొల్లహళ్లి, చప్పరదహళ్లి గ్రామాలలో విస్తరించి ఉంది. ఇది బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి 34 కి.మీ దూరంలో ఉంది. ఈ ఏడాది డిసెంబర్ 2025 నాటికి 100,000 ఐఫోన్ తయారీ లక్ష్యంగా పెట్టుకుంది.

**గణాంకాలు ఏం చెబుతున్నాయి?...** ఎస్అండ్‌పి గ్లోబల్ ప్రకారం.. 2024లో USలో ఐఫోన్ అమ్మకాలు 75.9 మిలియన్ యూనిట్లుగా ఉన్నాయి. వీటిలో భారతదేశం నుండి ఎగుమతులు మార్చిలో 31 లక్షల యూనిట్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం నుండి రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఐఫోన్లు ఎగుమతి అయ్యాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్విని వైష్ణవ్ ఏప్రిల్‌లో ప్రకటించారు.

**భారతదేశ ఐఫోన్లు అమెరికాలో అమ్మకాలు:** తైవాన్ కంపెనీ ఫాక్స్‌కాన్, భారతీయ కంపెనీ టాటా ఎలక్ట్రానిక్స్ భారతదేశంలో ఆపిల్ ఐఫోన్‌లను తయారు చేస్తాయి. జూన్ త్రైమాసికంలో అమెరికాలో అమ్ముడైన ఐఫోన్లలో ఎక్కువ భాగం భారతదేశంలోనే తయారవుతాయని ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ ఇటీవల కంపెనీ త్రైమాసిక ఫలితాల తర్వాత అన్నారు.

### రెండు నెలల శిశువు మిస్సింగ్.. అదే పనిగా ఏడుస్తున్న తల్లి.. ఆరా తీస్తే, పోలీసులే షాక్!

నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి.. కర్కశంగా మారింది. గోరు ముద్దులు తినిపించి.. అల్లారుముద్దుగా పెంచాల్సిన ఆ తల్లి, ఏకంగా కన్న కూతురిని చంపేసింది. కన్న పేగును తెంచి శిశువుకు జన్మనిచ్చిన తల్లి కసాయిగా మరి రెండు నెలల శిశువును బావిలో పడేసి చంపేసింది. ఈ ఘటన సిద్దిపేట జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేటజిల్లా అప్పనపల్లి గ్రామంలో సిద్దిపేట రూరల్ గ్రామానికి చెందిన శ్రీమన్, కవిత దంపతులు పనుల నిమిత్తం అప్పనపల్లి గ్రామంలో నివాసం ఉంటూన్నారు. వీరికి రెండు నెలల బాబు ఉన్నాడు. అయితే భర్త శ్రీమాన్ పని నిమిత్తం మిరుదొడ్డికి వెళ్ళగా, ఏం జరిగిందో తెలియదు కానీ, కవిత తన రెండు నెలల శిశువును బావిలో పడేసి చంపేసింది. మళ్ళీ తన బాబును ఎవరో బైక్‌పై వచ్చి ఎత్తుకెళ్లారంటూ ఓ డ్రామాకు తెరలేపింది. చివరికి రంగంలోకి దిగిన పోలీసులు అసలు గుట్టురట్టు బయటపెట్టారు. భర్త వచ్చాక బాబు కనపడటం లేదు అని, భార్యాభర్తలు దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న క్రమంలో కవితపై అనుమానం వచ్చిన పోలీసులు కవితను గట్టిగా నిలదీయడంతో బాబును చంపి బావిలో పడవేసినట్లు పోలీసులకు చెప్పినట్లు సమాచారం. ఈ విషయంను గోప్యంగా ఉంచి సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని గ్రామస్థుల ఆధ్వర్యంలో బాలుడి శవాన్ని బావిలో నుండి బయటకు తీశారు. ఆ వీడియోలు సోషల్ మీడియాలో చూసిన వారంతా కంటతడి పెడుతున్నారు.

# హైదరాబాద్‌లో కరోనా కలకలం..

**కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు పాజిటివ్...ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మరోసారి కోరలు చాచింది**
**ఇప్పటికే దేశవ్యాప్తంగా వేగంగా కేసులు పెరుగుతున్నాయి...తాజాగా తెలంగాణలో కొవిడ్ కలకలం రేపింది**
**ఈ మాయదారి వైరస్ రూపం మార్చుకుని మరోసారి పౌరులపై దండెత్తింది...ఏపీలోని విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటవ్‌గా నిర్ధారణైంది**
**ఆమె కుటుంబం ఉంటోన్న పరిసరాల్లో శానిటైజేషన్ చేశారు...పాజిటివ్ కేసు నమోదు కావడంతో ఏపీ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది**

**ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మరోసారి కోరలు చాచింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా వేగంగా కేసులు పెరుగుతున్నాయి. తాజాగా తెలంగాణలో కొవిడ్ కలకలం రేపింది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో కొవిడ్ కేసు నమోదయింది. కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు కొవిడ్ పాజిటివ్ అని తేలింది..**
మళ్లీ కరోనా టెర్రర్ మొదలయింది. ఈ మాయదారి వైరస్ రూపం మార్చుకుని మరోసారి పౌరులపై దండెత్తింది. తాజాగా తెలంగాణలో సైతం కోవిడ్ కలకలం చెలరేగింది. హైదరాబాద్‌లోకి కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు కరోనా సోకింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని.. ప్రజలు మాస్కులు ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది.

**ఏపీలోనూ వైరస్ టెన్షన్...** ఏపీలోని విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటవ్‌గా నిర్ధారణైంది. ఆమె కాంటాక్ట్స్ వెరిఫై చేసిన అధికారులు.. ఎవరికి లక్షణాలు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆమె కుటుంబం ఉంటోన్న పరిసరాల్లో శానిటైజేషన్ చేశారు. పాజిటివ్ కేసు నమోదు కావడంతో ఏపీ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. దేశంలో కొవిడ్ కేసులు





పెరుగుతున్న దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాలంటూ సిబ్బందికి సూచనలు జారీ చేసింది. సమూహాలుగా ఏర్పడే కార్యక్రమాలు చేయొద్దంటోంది ఆరోగ్య శాఖ. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి లక్షణాలు ఉంటే.. వెంటనే కొవిడ్ టెస్ట్ చేయించుకోవాలని చెబుతోంది. రైల్వేస్టేషన్, బస్టాండ్, ఎయిర్‌పోర్టుల్లో.. సోషల్ డిస్టెన్స్, మాస్క్ తప్పనిసరి అని హెచ్చరిస్తోంది. విదేశాల నుంచి వచ్చినవారు తప్పనిసరిగా కొవిడ్ టెస్ట్ చేయించుకోవాలని సూచిస్తోంది. అధికారులకు ప్రత్యేక సూచనలు చేసిన హెల్త్ డైరెక్టర్.. మాస్కులు, పీపీఈ కిట్లు, అందుబాటులో ఉంచాలని సూచించారు.

# మరోమారు వైరస్ దాడి..

### 9 నెలల చిన్నారికి కరోనా పాజిటివ్.. ఆరోగ్య శాఖ అలర్ట్..!

**కర్నాటక ఆరోగ్య శాఖ వెల్లడించిన లెక్కల ప్రకారం.. 2025 జనవరిలో మూడు కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా.. ఫిబ్రవరిలో ఒక కేసు నమోదైంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో మూడు కేసులు వెలుగు చూశాయి. మే నెలలో మాత్రం కొవిడ్ వేగంగా వ్యాప్తి చెందింది. మే 23వ తేదీ వరకు 33 కొవిడ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.**




కోవిడ్-19 మరోమారు ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేస్తోంది. 2019లో యావత్ ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి మరోమారు చాప కింద నీరులా విజృంభిస్తోంది. దేశంలో మళ్లీ కరోనా వైరస్ కోరలు చాస్తోంది. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణతో పాటు కర్నాటకలోనూ కరోనా వైరస్ వేగంగా వ్యాపిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా బెంగళూరులో 9 నెలల శిశువు వైరస్ పాజిటివ్‌గా వచ్చింది. బెంగళూరులో తొమ్మిది నెలల పసికందుకు కోవిడ్-19కు పాజిటివ్ నిర్ధారణ అయినట్టుగా ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. మే 22న రాపిడ్ యాంటిజెన్ టెస్ట్ ద్వారా శిశువుకు పాజిటివ్ వచ్చినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హర్ష్ గుప్తా తెలిపారు. శిశువు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ప్రస్తుతం బెంగళూరులోని కలాసిపాల్యలోని వాణి విలాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టుగా వెల్లడించారు. కర్నాటక ఆరోగ్య శాఖ వెల్లడించిన లెక్కల ప్రకారం.. 2025 జనవరిలో మూడు కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా.. ఫిబ్రవరిలో ఒక కేసు నమోదైంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో మూడు కేసులు వెలుగు చూశాయి. మే నెలలో మాత్రం కొవిడ్ వేగంగా వ్యాప్తి చెందింది. మే 23వ తేదీ వరకు 33 కొవిడ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.

### తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం చొరవను

# వివరించిన కిషన్ రెడ్డి

**తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం కీలకంగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మిల్లెట్ల పరిశోధన, రైల్వే భద్రత, నైపుణ్య శిక్షణ కేంద్రాల ద్వారా సమగ్ర ప్రగతికి పునాది వేస్తోందన్నారు. ప్రజావసరాలు, పరిశోధనలలో రాష్ట్రం మంచి పురోగతి సాధించిందన్నారు. పూర్తి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం పదండి..**



ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2014 నుంచి తెలంగాణకు పలు కీలక కేంద్ర ప్రభుత్వ సంస్థలు వచ్చాయని కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు కల్పించడం, పరిశోధనలను ప్రోత్సహించడం, ప్రజాప్రయోజన కార్యక్రమాలను అమలు చేయడంపై కేంద్రం నిరంతర కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యతా విధానాల ఫలితంగా, తెలంగాణకు సమగ్ర అభివృద్ధి సాక్ష్యంగా నిలిచిందని చెప్పారు. 1. మిల్లెట్ పరిశోధనలో ప్రపంచ కేంద్రం – హైదరాబాదు మిల్లెట్ ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటించేందుకు కేంద్రం పలు దేశాలతో ఒప్పందాలు చేసుకుంది. తెలంగాణలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (IIMR) ద్వారా మిల్లెట్లపై పరిశోధన ఇప్పటికే జరుగుతోంది. రూ. 250 కోట్ల వ్యయంతో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్ స్థాపనకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంది. ఈ కేంద్రం పూర్తిగా పని చేయడం మొదలైన తర్వాత, మిల్లెట్ల పరిశోధన, అభివృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతమవుతుంది. హైదరాబాదులో స్థాపించనున్న ఈ కేంద్రంలో సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ లాబ్, ఇంటర్నేషనల్ హాస్టల్, మిల్లెట్ మ్యూజియం, ట్రైనింగ్ రూమ్‌లు, ఆధునిక పరిశోధనా ల్యాబ్‌లు ఉంటాయి. రైతులకు అధిక నాణ్యత గల మిల్లెట్ విత్తనాలు అందిస్తారు. 2. కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ – సికింద్రాబాద్ భారతదేశ స్వదేశీ రైల్వే భద్రతా సాంకేతికత కవచ్ అభివృద్ధికి కేంద్రం ప్రత్యేకంగా దీన్ని ఏర్పాటు చేసింది. మొదటగా రూ. 41.11 కోట్లతో ప్రారంభమైన ఈ కేంద్రం, ఇప్పుడు రూ. 274 కోట్ల వ్యయంతో మరింత విస్తరించబడుతోంది. 5జీ సాంకేతికతపై టెస్టింగ్ సదుపాయాలను IIT-చెన్నైతో కలిసి అభివృద్ధి చేశారు. ఈ కేంద్రం రైల్వే సంకేతాలు, భద్రత సంబంధిత పరిశోధన, ఇంజనీరింగ్ శిక్షణ, సంస్థల భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేస్తుంది. MGIT (హైదరాబాద్), %వీవీవీ% యూనివర్శిటీ (గోరఖ్‌పూర్), MBM యూనివర్శిటీ (జోధ్‌పూర్) వంటి సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పరచబడ్డాయి. 3. నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (NSTI) - హైదరాబాదు వికసిత్ భారత్ ప్రణాళికలో భాగంగా, రూ. 60,000 కోట్ల వ్యయంతో ఐటీఐలను అభివృద్ధి చేయడంపై కేంద్రం దృష్టి పెట్టింది. ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (NCOE) లను నైపుణ్యాల అభివృద్ధి కోసం రూపొందిస్తున్నారు. రూ. 200 కోట్లతో ఈ నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను అభివృద్ధి చేస్తారు. NSTI, శిక్షకులకు ప్రీ-సర్వీస్, ఇన్-సర్వీస్ శిక్షణ అందించడంతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాలతో నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుంది. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిబద్ధతతో పని చేస్తోందని కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి ఉదాహరణలతో సహా వివరిస్తున్నారు. పరిశోధన, శిక్షణ, రైతులకు మద్దతు వంటి అన్ని రంగాల్లో కేంద్రం చేపట్టిన చర్యలు, రాష్ట్రాన్ని ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు నడిపించాయని ఆయన చెబుతున్నారు.

### తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన..

రాబోయే 2 రోజుల్లో కేరళలో రుతుపవనాలు ప్రారంభానికి పరిస్థితులు అనుకూలంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతంలోని మిగిలిన ప్రాంతాలుబీ లక్షద్వీప్ ప్రాంతంలోని కొన్ని ప్రాంతాలు, కేరళ, కర్ణాటక & తమిళనాడులోని కొన్ని ప్రాంతాలుబీ దక్షిణ & మధ్య ప్రాంతాలలోని మరికొన్ని ప్రాంతాలు. బంగాళాఖాతం, ఉత్తర బంగాళాఖాతం, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలపై నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా మారే అవకాశం ఉంది. మే 27వ తేదీ నాటికి పశ్చిమ మధ్య మరియు దానిని ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఆంధ్ర ప్రదేశ్ యానంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి మరియు పశ్చిమ గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఇప్పుడు తెలుసుకుందాం...

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :-** శుక్రవారం, శనివారం, ఆదివారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు.. బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-** శుక్రవారం, శనివారం, ఆదివారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు.. బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**రాయలసీమ :-** శుక్రవారం, శనివారం, ఆదివారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.

# ప్రత్యేక పూజలందుకున్న వైష్ణవి దేవి



**చౌడేపల్లి మే 23 సూర్య న్యూస్ :** మండలం లోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# బోయకొండలో రాహుకాల అభిషేకం

**అన్నదానానికి విశేష స్పందన**

**చౌడేపల్లి మే 23 సూర్య న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్దతిలో




నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేద మంత్రాలతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి, విశిష్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులు ,ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉపకమీషనర్ జే.ఏకాంబరం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అమ్మవారి ఆశిస్సులకోసం వచ్చే భక్తుళకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది. ప్రతి వారము అమ్మవారి చే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆద్వర్యంలోఅన్నదానంనిర్వహిస్తున్నారని,ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు, విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవణం లో సంప్రదించవచ్చునని, ఇచ్చిన విరాలాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఈ.ఓ ఏకాంబరం తెలియజేశారు.

### పీఎం శ్రీ క్రింద చేపట్టిన నిర్మాణాలను వేగవంతంగా

# పూర్తి చేయండి

**జూన్ 6వ తేది నాటికి పెండింగ్ పనులు పూర్తి కావాలి :జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 23 సూర్య న్యూస్:** పిఎంశ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం క్రింద జిల్లాలో 40 పాఠశాలల్లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల,






ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, కిచెన్ గార్డెన్స్ తదితర నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద చేపట్టిన నిర్మాణాలపై ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద మొదటి విడత కింద 28 పాఠశాలలు, రెండో విడత కింద 12 పాఠశాలల్లో రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, ఆర్ఓ ప్లాంట్లు, కిచెన్ గార్డెన్స్ తదితర 144 పనులు మంజూరయ్యాయన్నారు. మొదటి విడతలో 28 పాఠశాలల్లో ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలను తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించాలన్నారు. పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులు జూన్ 6వ తేది నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలలో నిర్మించిన రసాయన ప్రయోగశాల గోడల మీద రసాయనాల పేర్లతో కూడిన పెయింటింగ్స్ వేయించాలన్నారు. అదే విధంగా ప్లే గ్రౌండ్స్ నిర్మించే సమయంలో చాలా జాగ్రత్తగా నిర్మాణాలను చేపట్టాలన్నారు. కిచెన్ గార్డెన్స్ కు సంబంధించి ఫెన్సింగ్ పూర్తయిందని విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఇందుకు హార్టికల్చర్ సిబ్బందిని వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనులపై జూన్ 6వ తేదీన పునః సమీక్షిస్తానని అప్పటిలోగా పనులన్నీ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ర్యాంపు నిర్మాణాలకు మూడు రోజులు, వర్షపు నీటి నిల్వ కుంటలు, టాయిలెట్స్ ను వారం రోజుల్లో నిర్మించే అవకాశం ఉందని నాణ్యతలో రాజీ పడకుండా 15 రోజుల్లో పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కూడా స్కూల్ కమిటీ వారిని సమన్వయం చేసుకుంటూ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# నవధాన్యాల సాగు భూసారం బాగు

**సి.బెళగల్ మే 23 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో రైతు మధుసూదన్ రెడ్డి గారి




మూడెకరాల పొలంలో ప్రి మన్సూన్ డ్రై షోయింగ్ (%ళావీణూ%) పద్ధతిలో నవధాన్యాల సాగు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ నవధాన్యాల సాగు చేయడం వల్ల భూసారం పెరుగుతుందని అన్నారు. అలాగే సేంద్రియ కర్బనం, వానపాములు వృద్ధి చెందుతాయని,అలాగే జీవవైవిద్యం పెరుగుతుందని అన్నారు.కావున రైతులందరూ వారికున్న పొలాలలో నవధాన్యాల సాగు చేసి పచ్చి రొట్టె ఎరువులుగా కలియ దున్నుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జ్ రవిసాగర్,యూనిట్ ఇంచార్జు శేఖర్,వెంకటేష్,విఏఏ ఊర్మిల,ఐసీఆర్పీలు పరుశరాముడు,వీర శేఖర్, మోడల్ మేకర్ ఉరుకుంద మరియు రైతులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ కు శంకుస్థాపన చేసిన

# జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**జగ్గంపేట మే 23 సూర్య న్యూస్:** స్థానిక గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద ప్రభుత్వం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ 61 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నిరుపేదల కడుపు నింపిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం మూసివేసింది. ఈ పథకం నిలుపుదల ద్వారా వేలాదిమంది నిరుపేదలు, కార్మికులు, కర్షకుల కడుపుకొట్టింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ కేంద్రం ఏజెన్సీ ముఖద్వారం జగ్గంపేటలో కూడలి ప్రాంతంలో నిత్యం ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి వస్తూ ఉంటారని వైద్యం కోసం, వారపు సంతల కోసం వస్తూ చేతిలో డబ్బులు లేకపోవడం, ఇంటి వద్ద క్యారేజీ సమకూర్చ లేని పరిస్థితుల్లో ఉన్నవారికి గతంలో టీడీపీ ప్రభుత్వం అన్న



క్యాంటీన్ల ద్వారా అతి స్వల్ప ధరకే ఆహారం ఈ అన్న క్యాంటీన్ ఉపయోగపడుతుందని ఉద్దేశంతో నూతన క్యాంటీన్ భవనాన్ని నిర్మించడానికి ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అక్షయపాత్ర ఆధ్వర్యం లో సరఫరా చేసిన ఆహారాన్ని రూ.5కే ఉదయం అల్పాహారం, రూ.5కే మధ్యాహ్నం లంచ్, రాత్రిపూట రూ.5కే డిన్నర్ ద్వారా పేదలకు ఆహారం అందిస్తుందని నవీన్ అన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఉచిత అన్న కాంటీన్ నిర్వహిస్తున్నామని నవీన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పురం శెట్టి శివాజీ, పబ్లిక్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ డి ఈ ఈ గంగరాజు, ఏ ఈ సురేంద్ర, బచ్చల సుధీర్, దాపర్తి సీతారామయ్య, ఎమ్మార్వో రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, బద్ది సురేష్, మారిశెట్టి రాధా, ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ రాజు, కోడూరి రమేష్, ఎండి కాజా, పంచాయతీరాజ్ డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### దివంగత నేత వైయస్ రాజారెడ్డికి

# వైసీపీ నాయకుల ఘన నివాళి

**పులివెందుల టౌన్ మే 23సూర్య న్యూస్ :** దివంగత నేత వైయస్ రాజారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణంలోని స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు ఆయన



చిత్రపటానికి పూలమాలవేసి ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజారెడ్డి పులివెందుల ప్రాంత ప్రజలకు ఆరాధ్యుడని ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి ప్రతి ఒక్కరిని ఆదరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవాడని అటువంటి వ్యక్తి మనమధ్య లేకపోవడం తీరని లోటని అన్నారు. ఎక్కడ ఉన్నా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, బ్యాటరీల ప్రసాద్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నీటిని వృథాగా పోనీయకండి..!

**త్రాగునీరు సక్రమంగా వస్తున్నాయా**

**ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు**

**మణుగూరు మే 23 సూర్య న్యూస్:** నీటిని వృథా పోనియకుండా అవసరం మేర పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు ప్రజలకు సూచించారు. పట్టణంలోని




శివలింగాపురం ఏరియాలో ఉదయాన్నే పంపులు వస్తున్న సమయంలో మున్సిపల్ కమిషనర్ తన సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి పంపులు వస్తున్న తీరును పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా పంపులు రాక పోయిన సన్నగా వచ్చిన, లీకులు ఉన్న ఇంకా ఇతర సమస్యలు ఉన్న తమ కార్యాలయానికి వచ్చి పిర్యాదు చేయాలని తెలిపారు. ఎండాకాలం లో నీటి ఎద్దడి లేకుండా త్రాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రజలు కుడా అవసరం మేరకు నీటిని పట్టుకోని వృథాగా పోకుండా క్లోస్ చేసుకోవాలని సూచించారు. పంపులు లేని కాలనీలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### స్పోర్ట్స్ సిటీకి భూముల కోసం...

# రైతులతో సమావేశం

**సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ శాసనసభ్యులు కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో మే 23 సూర్య న్యూస్** జిల్లా లో ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సేకరించనున్న భూములకు సంబంధించిన రైతులతో




మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ , సిఆర్డిఏ అధికారులతో కలిసి రైతులతో సమావేశమైన శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మన మైలవరం నియోజకవర్గం అమరావతిలో భాగమైందన్నారు. ఇక్కడ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటయితే ఈ ప్రాంతం పూర్తిగా అభివృద్ధి చెందుతుందని, ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పలు గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి, మూలపాడు, కేతనకొండ గ్రామాల్లో ఇప్పటికే అధికారులు గ్రామసభలు నిర్వహించగా, ఈ గ్రామసభలలో ఎక్కువ మంది స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం తమ భూములు ఇచ్చేందుకు ఆసక్తి చూపించారన్నారు. ఆ మేరకు గ్రామసభల్లో తీర్మానాలు కూడా చేశారన్నారు.ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో భూములు సేకరించడం వల్ల రైతులకు ఎటువంటి నష్టం ఉండదన్నారు.పైగా రైతులకు కూడా రిటర్నబుల్ ఫ్లాట్స్ కేటాయించడంతో రైతులకు కూడా మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు.ఆ భూములు వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతాయన్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అద్భుత జల సంపన్నుడు....

# మహానంధీశ్వరుడు

**మహానందీశ్వరుని దర్శించుకున్న పలువురు**

**మహానంది మే 23 సూర్య న్యూస్** ప్రకృతి ప్రసాధించిన వరం, అద్భుత జల సంపన్నుడు మహానంధీశ్వర స్వామి అని, 365 రోజులు ఇంచు తగ్గకుండా మహానంది పుణ్య క్షేత్రం లోని



కోనేరుల్లో నీటి ప్రవాహం ఉటూ సుమారు రెండు వేల ఎకరాకు సాగునీరు రైతులకు అందుతూ ఉండడం అద్భుతం అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రముఖ శైవ క్షేత్రం మహానందికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కీ ఆలయ అధికారులు సాధర స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరీదేవి సహిత



మహానంధీశ్వర స్వామి వార్లను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు.ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఐజి రాహుల్ దేవ్ శర్మ స్వామివారి దర్శనం చేసుకున్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భార్య బిసి ఇందిరమ్మ , మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పందితులు ఆలయ మర్యాదలతో సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందించి ఆశీర్వవచన చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, శ్రీనివాస నాయుడు, ఏఈఓ మధు, ఆలయ సూపర్డెంట్ సుబ్బారెడ్డి,శశిధర్ రెడ్డి, పాశం రాజు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్రలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

**అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకోవాలి:జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**

**కర్నూలు మే 23సూర్య న్యూస్:** యోగాంధ్రలో ప్రజలు భాగస్వామ్యులు అయి అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకోవాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ సెంటర్ వరకు నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్రలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 రోజున ప్రజలందరూ పాల్గొని ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు, ఇప్పటికే యోగాంధ్ర క్యాంపేయన్ ప్రారంభించుకోవడం జరిగిందని, అంతర్జాతీయ యోగా దినోత్సవం ఇంకా ఒక నెల ఉన్నదని, ఈ నెల రోజులు యోగ గురించి ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని, జూన్ 21 వ తారీకున విశాఖపట్నంలో మెగా ఈవెంట్ జరుగుతుందని దీనికి కొనసాగింపుగా రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా కార్యక్రమంలో పాల్గొనాలనే లక్ష్యంతో ఈ క్యాంపియన్ ను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఈనెల 24 మరియు 25 తేదీలలో మాస్టర్ ట్రైనర్స్ కి ఓరియంటేషన్ ట్రైనింగ్



ఇవ్వడం జరుగుతుందని మాస్టర్ ట్రైనర్స్ మండల స్థాయిలో వారం రోజులు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని ఈ యోగ ప్రోటోకాల్ ప్రకారం ట్రైనర్స్ కు ఐదు రోజులు, జనరల్ పబ్లిక్ కు 3 రోజులు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం యోగాసనాల పోటీలు నిర్వహించి గ్రామస్థాయిలో యోగా ను బాగా చేసిన వారికి మండల స్థాయిలో , మండల స్థాయిలో బాగా యోగ చేసిన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.జూన్ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున బాగా యోగా చేసిన వారికి బహుమతులు బహుకరించడం జరుగుతుందని అన్నారు. ప్రతిరోజు యోగా పై అవగాహన కల్పించుట కొరకు, ర్యాలీలు, మానవహారలు ఏదో ఒక ఈవెంట్ ద్వారా యోగా కార్యక్రమాన్ని ప్రోత్సహించడం కోసం ఒక నెల పాటు క్యాం పేయన్ జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ కోర్ట్ జడ్జి కిషోర్,డిఎస్ఓ రాజా రఘువీర్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, డిఎస్ డి ఓ.భూపతి రావు, డిఏఓ డాక్టర్ శ్రీనివాసులు, ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ కె వి ఎన్ ప్రసాద్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, వినియోగదారుల సంఘాల అధ్యక్షులు శివ మోహన్ రెడ్డి, ఐఓసి సేల్స్ ఆఫీసర్ రామ్మోహన్, వివిధ కంపెనీల గ్యాస్ ఏజెన్సీ ల సిబ్బంది, రేషన్ షాప్ డీలర్లు, వివిధ కంపెనీల పెట్రోల్ బంక్ డీలర్లు మరియు వారి సిబ్బంది పౌరసరఫరాల శాఖ కార్యాలయం సిబ్బంది తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

సూర్య
శనివారం 24 మే, 2025

# జూన్ నెలలో డీలర్ల దగ్గరే రేషన్ పంపిణీ

**: ఎమ్మార్వో పురుషోత్తముడు**

**సి. బెళగల్ మే 23 సూర్య న్యూస్** మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండలంలో గల రేషన్ డీలర్లకు సమావేశాన్ని ఎమ్మార్వో పురుషోత్తముడు నిర్వహించారు. ఎమ్మార్వో మాట్లాడుతూ ఎండియు ఆపరేటర్లను, వాహనాలను ప్రభుత్వం రద్దు చేసినందున, మండల ప్రజలు జూన్ నెల రేషన్ పంపిణీ డీలర్ల దగ్గరే జరుగుతుందని డీలర్లు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ ఐదవ తారీకు లోపు పంపిణీ చేయాలని రేషన్ డీలర్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో మండలంలో గల చౌకధర దుకాణదారులు పాల్గొన్నారు.



## ఊబలంక,కట్టుంగ గ్రామాల్లో అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన : ఎమ్మెల్యే బండారు





**కోనసీమ/రావులపాలెం మే 23 సూర్య న్యూస్:** మండలంలో ఊబలంక గ్రామంలో ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామంలో గోదావరి డెల్టా కాలువపై కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభివృద్ధి పనులకు,గన్నవరం కెనాల్ పై కట్టుంగ వద్ద 10 లక్షల రూపాయలతో పునర్నిర్మించనున్న అంకంపాలెం డీపీ ఇన్లెట్ కు,అలాగే ఉబలంక గ్రామం వద్ద డెల్టా కెనాల్ వద్ద పునర్నిర్మించనున్న కల్వర్ట్ నిర్మాణానికి ఎమ్మెల్యే సత్యానందరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా డెల్టా నీటి వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల పాదాచారులకు విశ్రాంతి మండపాలను కట్టించేందుకు

# భూములు కేటాయించండి

**-బిజెపి యువనేతప్రశాంత్**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 23 సూర్య న్యూస్:** తిరుపతి తిరుమల దేవస్థానం కి వివిధ ప్రాంతాల తిరుమలకు పాదయాత్రగా వేలాదిమంది ప్రజలు వెళ్తూ ఉంటారని తిరుమల వెంకన్న భక్తుల శాంతి భద్రత కొరకు కడప చెన్నై హాయ్ వే రోడ్డు సమీపంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని దేవస్థానం కు ప్రభుత్వం కేటాయించాలని కేటాయించిన భూమిలో భక్తుల సంరక్షణ విశ్రాంతి ఆహార భద్రత కొరకు తిరుపతి తిరుమల దేవస్థానం ద్వారా విశ్రాంతి మండపం నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని తాసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తాసిల్దార్ మనసా కి వినతి పత్రం ఈ కార్యక్రమంలో వివిధ హిందూధర్మిక సంఘాల తరపున కోడూరు బిజెపి మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, దశరథ రామయ్య, సాయి ఆచారి, బాలసుబ్రమణ్యం, వాచర్ల సుబ్బారావు, మహేష్, సంతోష్, ప్రకాష్ వర్మ, శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా

# వారణాసి చిత్రం విడుదల

**కోనసీమ /రావులపాలెం మే 23 సూర్య న్యూస్:** నవ యువ దర్శకుడు కథారచయిత పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన అడబాల రాహుల్ రాయ్ దర్శకత్వం



వహించి నిర్మించిన వారణాసి చిత్రాన్ని ఈరోజు బండారు సత్యానందరావు రావులపాలెం పార్టీ కార్యాలయంలో సినిమా పోస్టర్ రిలీజ్ చేసి సినిమా యూట్యూబ్ లో విడుదల చేశారు .ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నేను తెలుగు సినీ రచయితల సంఘ సభ్యుడిగా ఉంటూ అద్భుతమైన మెసేజ్ ఓరియెంటెడ్ కథలు అనేకం రాసుకొని ఆ కథలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నానన్నారు. వెండితెరపై మంచి దర్శకుడిగా ఎదగాలన్నది తన కలని అన్నారు. అందుకోసం ముందుగా ఈ డిపెండెంట్ మూవీ "వారణాసి" తన స్వీయ దర్శకత్వంలో నిర్మించానని తెలిపారు. ఇక వారణాసి మూవీ సమాజంలో బాలికలపై జరుగుతున్న దారుణ ఘటనలు వాటికి తగిన శిక్ష గురించి ఈ సినిమాలో అద్భుతంగా చిత్రీకరించానని చెప్పారు. ఈ సినిమాలో మచిలీపట్నానికి చెందిన కొక్కిలిగడ్డ నరసింహ, కొత్తపేట కి చెందిన పాటల రచయిత కవి కోటిపల్లి రామకృష్ణ, వారి మనుమరాలు చి. జాహ్నవి ప్రధాన పాత్రల్లో నటించగా, శశిదేవి గారు , గూడపాటి బూరయ్య , సాంబమూర్తి మరియు కొత్తపేట కి చెందిన యువకులు కోటిపల్లి దామోదర్, వలపుశెట్టి కిరణ్ , నేదునూరి సూర్య కిరణ్, చోడపనీడి ప్రకాశం , కుంచనపల్లి ఆదిత్య , (వాడపాలెం) సూర్య సాధనాల తదితరులు నటీనటులుగా నటించారన్నారు. ఈసినిమా మొత్తం సామ్ సంగ్ కంపెనీకి చెందిన గెలాక్సీ ఫోన్ ద్వారా యిలాయి బుడ్డి వెలుగులో చిత్రీకరించడం కూడా ఈ మూవీ ప్రత్యేకత అని తెలిపారు. ఈ మూవీ చూడాలనుకొనే వారు రాహుల్రోకోడ్ అనే యూట్యూబ్ ఛానల్ లో వీక్షించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి మంచి సినిమాలు తీసి దర్శకుడిగా ఎదగాలని దర్శకుడు రాహుల్ రాయ్ ని సినిమా టీం ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొత్తపేట మండల అధ్యక్షులు గనిశెట్టి వీరేష్, టిడిపి నాయకులు, చిత్రయూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# వన్ స్టాప్ సెంటర్ ద్వారా మెరుగైన సేవలు అందజేయండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 23 సూర్య న్యూస్:** వన్ స్టాప్ సెంటర్ ద్వారా హింసకు గురైన మహిళలకు సహాయ సహకారాలు అందించడంలో మెరుగైన సేవలు అందజేయాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మిషన్ శక్తి సమీకృత మహిళా సాధికారత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో ఇంచార్జి ఐసిడిఎస్ పిడి తేజేశ్వరి, డిఈఓ జనార్ధన్ రెడ్డి, ఐటిడిఎ పిఓ వెంకట శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ద్వారా అవసరం ఉన్న మహిళలకు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. వన్ స్టాప్ సెంటర్ ను 2024వ సంవత్సరం ఆగస్టు 1వ తేది జిల్లాలో ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 32 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసుల వివరాలను పూర్తి స్థాయిలో డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ లో ఆశ్రయం పొందిన మహిళలు కౌన్సిలింగ్ పొందిన అనంతరం సంబందిత స్వస్థలాల్లో వారు ఏ పరిస్థితిలో ఉన్నారన్న విషయాన్ని ఎప్పటికపుడు విచారిస్తూ ఉండాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ లో కూడా మహిళలు అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లతో పాటు వన్ స్టాప్ సెంటర్ చిరునామా, సిసిఏ నెంబర్లు కూడా ఏర్పాటు చేసేలా చూడాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పిల్లల్లో విద్యార్థి దశ నుండే పోక్సో కేసులపై అవగాహన కల్పించడం ద్వారా కొంత మేరకు కేసుల తగ్గే అవకాశం ఉంటుందన్నారు. బాల్య వివాహాలను నియంత్రించడానికి పెళ్లిల సమయంలో వివాహ వేదిక బుక్ చేసుకునే సమయంలో వధువు, వరుడి పుట్టిన తేదీలను పరిశీలించాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ లో సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టును భర్తీ చేసేలా ఫైల్ ప్రాసెస్ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో స్వీయ రక్షణ కోర్సులను జూన్ లో ప్రారంభించి సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలన్నారు. విద్యార్థినిలు, మహిళలు కూడా అందరీ చరవాణిలో తప్పనిసరిగా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, శక్తి టీమ్ ద్వారా అన్ని పాఠశాలలు, కళాశాల లోని విద్యార్థినలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కమిటీ సమావేశంలో యువజన సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ జుబేదాబేగం, జిల్లా ఖజానా శాఖ అధికారి లక్ష్మీదేవి, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

**:సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**

**తొండూరు మే 23 సూర్య న్యూస్ :** పులివెందుల సబ్ యూనిట్ పరిధిలోని సంతకొవ్వూరు గ్రామంలో "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమము యొక్క భాగంగా ఇంటింటా ఫీవర్ సర్వే మరియు లార్వా సర్వే నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమ కాటు వల్ల సంభవించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నీటి నిల్వలను తొలగించడంతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనే సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం, ఆరోగ్య కార్యకర్తలు రమణయ్య, సునీత మరియు ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, శారదా, తదితరులు పాల్గొన్నారు.



## నిజమైన అర్హులకు మొదటి దఫలో

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**గ్రామ కమిటీలు ఎంపిక చేసిన లిస్టు న్యాయబద్ధంగా లేదు**

**గ్రామ కమిటీలు సిఫారసు చేసిన లిస్టు ని రీ ఎంక్వయిరీ జరపాలి**

**కొండా చరణ్ బిఎస్ పి చర్ల మండల అధ్యక్షుడు**

**చర్ల మే 23 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో బిఎస్పి పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నియామకం లో గ్రామ కమిటీలు ఇచ్చిన లిస్టు అన్యాయమని అన్నారు చర్ల మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు మూడో దఫాలో కేటాయించవలసిన వ్యక్తులను మొదటి దశలోనే కేటాయించడం సరైంది కాదని అన్నారు రాజకీయ కుట్రలో భాగంగా పేదలకు అన్యాయం జరుగుతుందని ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు గుర్తించాలని కోరారు తక్షణమే రాజకీయాలకతీతంగా నిరుపేదలను గుర్తించి న్యాయం చేయాలని తెలియజేశారు లేకుంటే బీఎస్పీ ఆధ్వర్యంలో అర్హులైన వారిని గుర్తించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్, చెన్న మోహన్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్ పార్టీ కోశాధికారి పంబి కుమారి పార్టీ మండల ఈసీ మెంబర్ ఏ కుల వెంకటేశ్వర్లు పార్టీ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్, ఉప్పరిగుడం సెక్టార్ అధ్యక్షులు రాజు, కుదునూరు సెక్టార్ అధ్యక్షులు వర్షిక త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక లారీలు రోడ్డు...

# అడ్డంగా నిలిపితే చర్యలు తప్పవు

**-తహశీల్దార్ అద్దంకి నరేష్**

**మణుగూరు మే 23 సూర్య న్యూస్:** ఇసుక లారీలను ప్రధాన రహదారికి ఇరువైపులా అడ్డదిడ్డంగా నిలిపి వాహనదారులను ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ అద్దంకి నరేష్ శుక్రవారం ప్రకటనలో హెచ్చరించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా లారీలు నిలుపుదల చేయడం వలన ఇతర వాహనాలు, అంబులెన్స్ వెళ్లేందుకు దారి లేకపోవడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాణాపాయం జరిగితే బాధ్యత ఎవరూ వహిస్తారని మండిపడ్డారు. కనీసం అంబులెన్స్ కూడా దారి ఇవ్వాలన్న అవగాహన డ్రైవర్లకు లేదన్నారు. ఇటువంటి సంఘటనలు పురావృతం కాకుండా చూసుకోవాలని, లారీలకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని ఇసుక ర్యాంపు నిర్వాహకులకు సూచించారు.



# వాడపల్లి ఆలయం మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కృషి

**వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం మే 23 సూర్య న్యూస్:** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దేవాదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్ మరియు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సందర్శించారు. ముందుగా ఇరువురు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ దేవస్థానం ప్రాగణంలోని వసతులను,సేవలను పరిశీలించి భక్తుల సౌకర్యాల పై ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ ను అడిగి తెలుసుకున్నారు .మాస్టర్ ప్లాన్ రూపకల్పన కృషి చేస్తున్నట్టు ఆయన అన్నారు. మరింత మెరుగైన సౌకర్యాలు, వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ రామచంద్రమోహన్,ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా డెల్టా నీటి వైస్ చైర్మన్ కరటూరి నరసింహారావు, ఆత్రేయపురం తహసిల్దార్ ఆలయ సిబ్బంది ఉన్నారు.






# ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

**సంబంధిత అధికారులకు జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సూచన**

**హొళగుంద మే 23 సూర్య న్యూస్:** మండలంలోని పలు గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్యల పరిత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ మల్లికార్జునయ్య, ఏ ఈ రాంనీలా మరియు ఎంపీపీ తనయుడు ఈసా, సర్పంచ్ తనయుడు పంపాపతి, ఎంపీటీసీలతో కలిసి సమీక్షించారు. స్థానిక ఫిల్టర్ బెడ్ వద్ద వెళ్లి సంపు, మరియు ట్యాంకులను పరిశీలించారు. స్థానిక ఎస్ఎస్ ట్యాంకు నుండి ఫిల్టర్ బెడ్ ట్యాంకుల వద్దకు నీరు వచ్చి అక్కడినుండి ఇతర గ్రామాలకు సరఫరా జరుగుతుందని ఈ క్రమంలో స్థానికులకు నీటి సరఫరా చాలా ఇబ్బందికరంగా మారిందని సమస్యను తెలుసుకున్నారు. అయితే సంబంధిత ఎస్ఎస్ ట్యాంకు కాంట్రాక్టర్ విద్యుత్ సరిగా లేనందువల్ల సరైన సమయంలో నీటిని సరఫరా చేయలేకున్నామని చెప్పటంతో సదరుఅధికారులకు తాము ఆదేశించి ఇకపై అలాంటి విద్యుత్ అంతరాయాలు లేకుండా చూస్తామని అన్నారు. అలాగే త్వరలో జడ్పీ నిధులతో మరికొన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ లలిత, ఎంపీటీసీలు శివన్న ,కెంచప్ప, సర్పంచులు వైకాపా మండల కన్వీనర్ షఫిఉల్ల, కో కన్వీనర్ లక్ష్మన్న,నాయకులు సింధు వాళ్లం హనుమప్ప, రామకృష్ణ, దర్గన్న, ఎస్కే గిరి, మంజు నాయక్, కాకి పకీరప్ప, కుంటనహాలు గాదిలింగ, చాకలి శేఖర్, ముదటమాగి వెంకటేష్, పులి మల్లయ్య , సిద్దు,తదితరులు పాల్గొన్నారు.







EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

సచివాలయం ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ పాటించలేదా అంటూ

## ఎంపీడీవోను అడిగిన ఎమ్మెల్యే విరుపాక్షి

**హొళగుంద మే 23 సూర్య న్యూస్:** స్థానికంగా ఓ సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకుండా తమను పిలవకుండా సచివాలయం ప్రారంభోత్సవం ఏ విధంగా చేస్తారంటూ ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మండల ఎంపీడీవో విజయలలితను అడిగారు.



సచివాలయ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ లేకుండా కూటమి నాయకులతో సచివాలయం ప్రారంభించడంలో ఆంతర్యం ఏమిటని, ఎమ్మెల్యేకు పిలవకుండా సచివాలయ ప్రారంభోత్సవం ఏ విధంగా చేస్తారంటూ చురకలంటించారు. సచివాలయ వ్యవస్థను ప్రారంభించింది జగన్మోహన్ రెడ్డి అని, అంతే కాకుండా సచివాలయం నిర్మాణం కోసం వ్యయం కేటాయించింది వైకాపా ప్రభుత్వమని ఆ పనిని పూర్తి చేసినది కూడా వైకాపా నాయకులేనని అలాంటప్పుడు ప్రారంభోత్సవానికి మాత్రం వైకాపా ఎమ్మెల్యేను పిలవకుండా, ప్రోటోకాల్ పాటించకుండా హడావుడిగా ప్రారంభోత్సవం చేయడం ఏంటని అన్నారు. అయితే ఇందుకు సమాధానంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేర మరియు ఉన్నతాధికారులు సచివాలయాన్ని వెంటనే ప్రారంభించి అక్కడ సచివాలయ సేవలను ఏర్పాటు చేయాలని కోరటంతో హడావుడిగా సచివాలయాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. అయితే ఇది ఇలానే కొనసాగితే మరో మారు మాత్రం ప్రోటోకాల్ పాటించకపోతే సహించేది లేదని ఎమ్మెల్యే విరుపాక్షి, ఎంపీడీవో విజయ లలితకు సెలవిచ్చారు.

## మాజీ సీఎం జగన్ పై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే



**కొవ్వూరు మే 23సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రమైన రాజమండ్రిలో శుక్రవారం జరిగిన జిల్లా మహానాడులో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొవ్వూరు ఎమ్మెల్యే మాజీ సీఎం జగన్‌పై ధ్వజమెత్తారు ఐదు సంవత్సరాలు సీఎం గా ఉన్న జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర సంపదను దోచుకోవడానికి తప్ప ప్రజా సంక్షేమానికి కాదని విమర్శించారు వైసీపీ అవినీతి సామ్రాజ్యంలో తనతో పాటు ఐఏఎస్, ఐపీఎస్‌లను కూడా జైలు పాలు చేస్తున్నారని అన్నారు.

## శిరిగిరిపాడులో క్రీడా స్ఫూర్తి

# వెల్లివిరిసింది

**క్రీడా ఆశయంతో యువత ముందకెళ్లాలి**

**బహుమతుల అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి**

**పల్నాడు /వెల్దుర్తి మే 23 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామి వారి తిరునాళ్ల మహోత్సవాన్ని పురష్కరించుకుని గ్రామ పెద్దల సహకారంతో ఏర్పాటు చేసిన ఆల్ ఇండి యా పురుషులు, మహిళల వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్స్ గురువారం పొద్దు పోయే వరకు హోరా హోరిగా సాగింది. ఈ పోటీలో గెలిచిన విజేతలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదిగా బహుమతుల ప్రధానం జరిగింది. ఫైనల్ విజేతలు గా నిలిచిన ఎస్ఆర్ఎం పురుషుల జట్టుకు రూ. లక్ష నగదు, మెడల్స్,ట్రోఫీని అందజేశారు.









అలానే మహిళా విభాగంగా విజేతగా నిలిచిన ఎస్ఆర్ఎం మహిళా జట్టులకు రూ. 75 వేల నగదు, మెడల్స్ ట్రోఫీని అందజేశారు. రన్నర్ గా నిలిచిన ఐవోబీ పురుష జట్టు, సదరన్ రైల్వే మహిళా జట్లకు ఎమ్మెల్యే జూలకంటి బహుమతులను అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పల్నాడు ప్రాంతంలో క్రీడా విలసిల్లాలంటే ..యువతలో క్రీడా ఆశయం పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా నాలుగు రోజులు పాటు జాతీయ స్థాయిలో ఎంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లతో టోర్నమెంట్ నిర్వహించిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ హక్కులు సాధించేవరకు విశ్రమించాం

**: తూర్పాటి మనోహర్**



**వెల్దుర్తి మే23 సూర్య న్యూస్:** బేడబుడగ జంగం కులానికి కేంద్రంలో న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదని రాష్ట్ర అధ్యక్షులు తుర్పాటి మనోహర్ అన్నారు. చదువుకున్న జాతి బిడ్డలు ఉద్యోగ నోటిఫికేషన్ లో ఓసి, EWS ద్వారా ఉద్యోగం సాధించాలని, జాతి ప్రజలంతా ఐక్యతతో విభేదాలకు తావు ఇవ్వకూడదని కోరారు. ఈ మండల కమిటీ సమీక్ష సమావేశంలో తోట సుధాకర్, ఈబూది,మద్దిలేటి, ధూప మధు పాల్గొన్నారు.

## పిఎఫ్ డబ్బులు జమ చెల్లించకపోతే

# ఆందోళన తప్పదు

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు హెచ్చరిక**

**ఆత్మకూరు మే23సూర్య న్యూస్:** మున్సిపాలిటీ లో పనిచేస్తున్న వందమంది మున్సిపల్ కార్మికులకు తమ ఖాతాలో పిఎఫ్ జమ చేయకుంటే భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని అవసరమైతే మున్సిపల్ కార్యాలయం దగ్గర నిరాహార దీక్షకు సిద్దమని రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఏఐటీయుసీ కార్యాలయంలో సీపీఐ తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ యేసేపు లతో కలిసి వారు మాట్లాడారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 100 మంది మున్సిపల్ కార్మికులకు చెల్లించాల్సిన పిఎఫ్ డబ్బులను మున్సిపల్ కమిషనర్ చైర్మన్ నిర్లక్ష్యం చేస్తున్నారని వారి జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారని పెండింగ్లో ఉన్నడబ్బులు చెల్లించకపోతే డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే అనేకసార్లు మున్సిపల్ కమిషనర్ కు విన్నవించమని అయితే స్పందన లేదన్నారు. ఈ విషయంపై అధికారులు చైర్మన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. అవసరమైతే మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తామన్నారు.






## దాచేపల్లిలో వైయస్ఆర్‌సీపీ కార్యకర్త హరికృష్ణను...

# దారుణంగా హింసించిన పోలీసులు

**కూటమి ప్రభుత్వ చేతుల్లో కీలుబొమ్మలుగా పోలీస్ అధికారులు...వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి**

**పల్నాడు బ్యూరో మే 23 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనుమరుగై, అరాచకం రాజ్యమేలుతోందని వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాజాగా పల్నాడుజిల్లా దాచేపల్లిలో వైయస్ఆర్‌సీపీ కార్యకర్త హరికృష్ణను పోలీస్ స్టేషన్‌లో అత్యంత దారుణంగా పోలీసులు హింసించిన ఘటన పోలీస్ వ్యవస్థ అధికారపార్టీ కోసం ఎంతగా దిగజారిపోయిందనేందుకు అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి పార్టీల కార్యకర్తల మాదిరిగా పోలీస్ అధికారులే వ్యవహరిస్తున్నారని, బాధితులే ముద్దాయిలుగా మారుతున్న దుర్భర పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ధ్వజమెత్తారు.

**దాచేపల్లిలో పోలీసుల దారుణం...** పల్నాడు జిల్లా దాచేపల్లిలో నిన్న హరికృష్ణ అనే వైయస్ఆర్‌సీపీ కార్యకర్తపై అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేశారు. ఆ కేసు ఎఫ్ఐఆర్‌లో ప్రాథమికంగా ఎటువంటి ఆధారాలు లేకుండానే హరికృష్ణ హత్యాయత్నం చేశాడని రాసుకున్నారు. అంటే కుట్రపూరితంగానే హత్యాయత్నం కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారని తెలిసిపోతోంది. ఇది అన్యాయం అని గ్రామస్తులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి అడిగినా కనీసం సమాధానం చెప్పలేదు. మరోవైపు హరికృష్ణను రాత్రి పోలీసులు విపరీతంగా కొట్టడంతో కనీసం అతడు నడవలేని స్థితిలోకి వెళ్ళిపోయాడు. అతడిని పోలీసులు ఎంతగా హింసించారో వీడియో ఆధారాలు కూడా ఉన్నాయి. ఈ మీడియా సమావేశం ద్వారా వాటిని ప్రజలు కూడా చూసేందుకు ప్రదర్శిస్తున్నాం. పోలీసులు తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రిమాండ్ రిపోర్ట్‌లో అరెస్ట్‌కు సంబంధించిన వివరాలను కూడా తప్పుగా నమోదు చేశారు. తాము హింసించడం వల్ల అతడు నడవలేని స్థితిలో ఉన్నాడనే దానిని కూడా కప్పిపుచ్చుకునేందుకు గతంలోనే హరికృష్ణ కాళ్లకు గాయాలయ్యాయని, అతడు దానికి చికిత్స చేయించుకోలేదని, తాము అరెస్ట్ చేసే సమయంలో అతడు పారిపోయే ప్రయత్నంలో పరుగులు తీసి పడిపోవడం వల్లే ఆ గాయాలు అయ్యాయని రిమాండ్ రిపోర్ట్‌లో పచ్చి అబద్దాలు రికార్డు చేశారు. కానీ బాధితుడు హరికృష్ణ మేజిస్ట్రేట్ ముందు తనను పోలీసులు హింసించడం వల్లే గాయపడ్డానని స్పష్టంగా చెప్పడంతో ఆయనను చికిత్స కోసం ఆసుపత్రికి పంపారు. దీనిపై సదరు పోలీస్ అధికారులపై ప్రైవేటు కేసులు వేస్తున్నాం. దాచేపల్లి సీఐ భాస్కర్‌రావు గతంలోనూ ఇలాంటి అరాచకాలకు పాల్పడ్డారు. గతంలో పాలేటి కృష్ణవేణి అనే సోషల్ మీడియా యాక్టివిస్ట్‌ను కూడా ఇదే సీఐ అర్థరాత్రి అరెస్ట్ చేసి, ఆమెకు కనీసం భోజనం కూడా పెట్టించకుండా, అసభ్యంగా మాట్లాడి వేధించడంతో ఆయనపై ప్రైవేటు కేసు కూడా వేయడం జరిగింది. అలాగే తాడికొండ సీఐ మొవ్వా వాసు, డీఎస్పీ మురళీకృష్ణలు కూటమి ప్రభుత్వంలో రౌడీల్లా వ్యవహరిస్తున్నారు. మాజీ మంత్రి విడదల రజిని పట్ల సీఐ సుబ్బానాయుడు ఎంత దురుసుగా వ్యవహరించారో ప్రజలంతా చూశారు. ప్రభుత్వం చెప్పే దానిని తూచా తప్పకుండా, చట్టాలను ఉల్లంఘిస్తూ అమలు చేస్తామనే రీతిలో ఈ పోలీసుల వ్యవహారం ఉంది. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని తన సొంత నియోజకవర్గం తాడిపత్రిలోకి రానివ్వకుండా జేసీ ప్రభాకర్‌రెడ్డి బెదిరిస్తున్నా, జిల్లా ఎస్పీ దానికి వత్తాసు పలుకుతున్నారు. తన గ్రామానికి వెళ్ళేందుకు పోలీస్ రక్షణ కల్పించాలని పెద్దారెడ్డి కోర్ట్‌ను ఆశ్రయించారు. పెద్దారెడ్డికి పోలీస్ రక్షణ ఇవ్వాలని జిల్లా ఎస్పీకి కోర్ట్ డైరెక్షన్ ఇచ్చినా కూడా పోలీసులు దానిని అమలు చేయడానికి సాకులు చెబుతున్నారు. మనంఇది ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉన్నామా అనే సందేహం కలుగుతోంది.



## యడ్లపాడు-1 సచివాలయాన్ని...

# సందర్శించిన తహశీల్దార్

**రేషన్ కార్డులపై క్షేత్రస్థాయి పరిశీలన**

**చిలకలూరిపేట /యడ్లపాడు మే23సూర్య న్యూస్:** మండల తహశీల్దార్ జెట్టి విజయశ్రీ గురువారం యడ్లపాడు%-%1 సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై అక్కడి సిబ్బందితో సమావేశమై దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అర్హత నిర్ణయం తదితర ప్రక్రియలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతికుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయాలని, అనర్హుల వద్ద నుంచి పథకాన్ని కాపాడాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉందన్న విషయాన్ని విస్మరించ వద్దన్నారు. రేషన్‌కార్డుల మంజూరుపై సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఆమె వెంట ఉపతహశీల్దారు అనురాధ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, వీఆర్వో కేపీ చారి, పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-6 స్వాతిప్రియ, జీఎంఎస్‌కే రేవతి తదితరులు ఉన్నారు.



## పరిష్కారం కానీ సమస్యలు తెలుసుకునేందుకే

# విద్యుత్ లోక్ అదాలత్

**విద్యుత్తు శాఖ కార్య నిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి**

**పులివెందుల టౌన్ మే 23సూర్య న్యూస్** పరిష్కారం కానీ సమస్యలు తెలుసుకునేందుకే విద్యుత్ లోక్ అదాలత్. మీ సమస్యను మా సమస్య గా భావించి తప్పకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని విద్యుత్తు శాఖ కార్య నిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం లో ఎన్నో సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న విద్యుత్ సమస్యలను తెలుసుకునేందుకే విద్యుత్ లోక్ ఆదాలత్ నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అంబకపల్లె రోడ్డు లోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ కళావేదికలో విద్యుత్ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్పర్సన్ శ్రీనివాస్ ఆంజనేయమూర్తి, రిటైర్ జడ్జి ఆర్థిక సభ్యులు రామ్మోహన్ రావు, సాంకేతిక సభ్యులు ఎస్ఎల్ అంజన్ కుమార్, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ లోక్ అదాలత్ ఇద్దరు వినియోగదారులు తమ సమస్యలను తీసుకురావడం జరిగిందన్నారు. ఒక రైతు అడిషనల్ లోడ్ కోసం2001లో దరఖాస్తు చేసిన ఇప్పటివరకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వలేదు మా సమస్యను పరిష్కరించలేదని వారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మరొక వ్యక్తి 2021లో విద్యుత్ బిల్లులు అధికంగా రావడం జరిగిందని లోక్ అదాలత్ లో పరిష్కరించాలని తమ సమస్యలు విన్నవించారు. దీనికి అధికారులు స్పందించి విద్యుత్ వియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులకు సూచించారు. మీ సమస్యను మా సమస్యగా భావించి తప్పకుండా తగు న్యాయం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీలు గురు మోహన్ రెడ్డి, నాగేంద్ర, ఏఈలు జగదీశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మఠం శివాలయ పునర్నిర్మాణానికి భారీ విరాళం

**జగ్గయ్యపేట మే23 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణము పాలేటివొడ్డున వేంచేసియున్న శివ పంచాయతన క్షేత్రం మఠం శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి భక్తులు చేడే నాగేశ్వర రావు, చేడే జనార్దన రావు, చేడే వెంకటేశ్వర రావు సంయుక్తంగా ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం 1,16,000 రూపాయలు విరాళముగా అందజేశారని మఠం శివాలయం ట్రస్ట్ కమిటీ తెలియజేసింది.



## బిజెపి పార్టీ బయ్యారం


# మండల కమిటీ ఏర్పాటు

**మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్**

**మహబూబాబాద్ మే 23 సూర్య న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు, భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి యాప సీతయ్య, మండల ప్రబారి విమల్ జైన్ ఆదేశానుసా రంగా బయ్యారం మండల బిజెపి పార్టీ మండల కమిటీని మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్



కమిటీని శుక్రవారం ప్రకటించారు. మండల కేంద్రంలో మండల కమిటీని ఏర్పాటు చేసి నియామక ఉత్తర్వులను కమిటీ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు. పార్టీ మండల ఉపాధ్యక్షులుగా బానోతు రమేష్,పోలేబోయిన నరేష్,నద్దునూరి మంగమ్మ, జెర్రిపోతుల శ్రీనివాస్,పార్టీ ప్రధాన కార్యదర్శిగా తుమ్మల శ్రీనివాస్,ఊకే రామ్మూర్తి కార్యదర్శులుగా సువర్ణపాక విజయ, దేరంగుల రాంబాబు,ఆడేపు జై ప్రసాద్, బొల్లి రామ్మూర్తి, కోశాధికారిగా దాసరి క్రాంతి తో పాటు 34 మంది కార్యవర్గ సభ్యులతో మండల కమిటీని ఏర్పాటు చేసి వారికి నియామక ఉత్తర్వులను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నంబూరి రామకృష్ణ,మహబూబాబాద్ జిల్లా మాజీ అద్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు,పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మోకాళ్ళ విశ్వేశ్వరరావు,,ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,ఊకే రామ్మూర్తి ఆడపు జయ దాసరి దాసరి క్రాంతి కుమార్, కురియాల చంద్రయ్య,బత్తుల వీరస్వామి,ఆకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్రలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి అరుదైన అవకాశం

**బ్రెజిల్ లో జరిగే బ్రిక్స్ సమావేశాలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికీ ఆహ్వానం**

**నంద్యాల మే23 సూర్య న్యూస్:** భారతదేశ చరిత్రలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీ డి పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి అరుదైన అవకాశం లభించింది, బ్రెజిల్‌దేశంలో జరిగే 11వ బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు శుక్రవారం ఆహ్వానం అందింది. 2024 లో నంద్యాల పార్లమెంట్ నుండి భారీ మెజారిటీతో విజయం సాధించిన తరువాత కేవలం మొదటి ఏడాదిలోనే గడిచిన ఆగష్టులో ఆస్ట్రేలియా విక్టోరియా పార్లమెంట్ లో భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించడం,అక్టోబర్ నెలలో యునైటెడ్ నేషన్స్ యు ఎన్ కాన్ఫరెన్స్కు కు పాల్గొనడం జూన్ 3 నుంచి 5వ తారీఖు వరకు బ్రెజిల్ దేశంలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కు బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం భారతదేశ తరుపున లోక్సభ



స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా నాయకత్వంలో, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివాన్ష్ తోనేకూడిన బృందంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరికి భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం. అలాగే జూలై 4 నుండి 6 వరకు జరిగే బ్రిక్స్ అగ్ర సదస్సుకు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం వహించడం గర్వకారణం. ఈ బ్రిక్స్ చర్చల సమావేశాల్లో పాల్గొనే అవకాశాన్ని కల్పించిన భారతప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా,లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిల్లా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

### రోగులకు సేవ చేయడంలోనే...
## సంతృప్తి, సంతోషం లభిస్తుంది

**శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్**

**ధర్మవరం మే 23 సూర్య న్యూస్ :** రోగులకు సేవ చేయడంలోనే సంతృప్తి, సంతోషం లభిస్తుందని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ



సందర్భంగా వారు ప్రభుత్వ ఆసుపత్రిలోని 380 మంది రోగులకు, సహాయకులకు వైద్యులు, నర్సుల చేతులు మీదుగా భోజనపు ప్యాకెట్లను పంపిణీ చేశారు. అంతేకాకుండా గర్భవతులకు ప్రత్యేకంగా స్వీట్లు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నామ ప్రసాద్ మాట్లాడుతూ నేటి ఈ సేవ కార్యక్రమానికి సేవాదాతగా ఉరుకుండ్ల రంగనాథం వారి కుటుంబ సభ్యులు సహాయ సహకారములతో నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. దాతల సహాయ సహకారము లేనిదే ఎటువంటి కార్యక్రమాన్ని నిర్వహించలేమని, ధర్మవరంలో దాతలకు కొదువు లేదన్న సిద్ధాంతంతో తాము ముందుకు వెళుతున్నాను మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. పుట్టపర్తి భగవాన్ సాయిబాబా వారి ఆశీస్సులతో పలు కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు నిర్వహిస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉంటూ, మానవతా విలువలను పెంపొందించేలా తమ జీవితాన్ని మలుచుకోవాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రి తరపున సత్యసాయి సేవా సమితి వరకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

### కులాంతర వివాహం చేసుకున్నాం...
## రక్షణ కల్పించండి – నూతన వధూవరులు


**చౌడేపల్లి మే 23 సూర్య న్యూస్ :** మండలం లోని ఆమినిగుంట యస్సి కాలనీ కి చెందిన రమేష్ కుమారుడూ ప్రేమ్ కుమార్ పెద్ద పంజాణి మండలం రాయల పేట తాయారమ్మ



కాలనీకి చెందిన భజంత్రీ నాగరాజ కుమార్తె లక్ష్మీ ప్రియా కుప్పం లో బి.టెక్ చదువుతూ గత ఆరు సంవత్సరాలు గా ప్రేమించు కుంటున్నారని, గతంలో కూడా మైనర్లు గా ఉన్నప్పుడు వివాహం చేసుకు న్నారు. ఐతే అప్పుడు పెద్దమనుషులు మాట్లాడి,ఎవరి ఇంటికి వాళ్ళను పంపడం చేశారు. ఐతే ప్రస్తుతం వారు ఇద్దరూ మేజర్లు కావడం తో పెళ్ళి చేసుకున్నారు. ఇద్దరు కులాలు వేరు కావడం తో ప్రేమజంట చౌడేపల్లి పోలీసులను ఆశ్రయించారు. ఐతే సదరు లక్ష్మీ ప్రియ తప్పిపోయినట్లు అమ్మాయి చదువు చున్న చోటు కేసు నమోదైనట్లు తెలిపారు. ఐతే చౌడేపల్లి పోలీసులు వారిరువురి నుంచి కుప్పం పోలీసుస్టేషన్ కు పంపడం జరిగింది.

### ఉపాధి హామీ పథకంలో ఎలాంటి
## అవకతవకలు జరగలేదు

**లింగాల మే 23సూర్య న్యూస్:** మండలం లింగాల గ్రామంలో ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగుతున్నాయని మండల సర్వసభ్య సమావేశంలో ఓ వ్యక్తి



ఆరోపించడంతో దీనిపై అధికారులు విచారణ చేయగాలింగాల గ్రామంలోని ఉపాధి హామీ పనుల పై ఆరోపణల పై అధికారులు విచారించారు. ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవినీతి అవకతవకలు జరగలేదని అన్ని సక్రమంగానే జరుగుతున్నాయని ప్రతి ఒక్కటి ఆన్లైన్ ద్వారా చేస్తారని ఇందులో ఎటువంటి అవకతవకలు చేసే అవకాశం ఉండదని అధికారులు తెలిపారు. ఉద్దేశపూర్వకంగానే కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు, అధికారులు తెలిపారు.

### పుట్టినరోజు సందర్భంగా
## అన్నదాన కార్యక్రమం

**ధర్మవరంమే 23 సూర్య న్యూస్** పట్టణం కి చెందిన రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో యదార్ధ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు






సహకారంతో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు 80 మందికి, అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు కన్నా వెంకటేష్, యథార్థ క్లినిక్ డాక్టర్ ఎం ఉమేష్ కుమార్ పూజా దేవి కుమారుడైన ఎం యదార్ధ కుమార్, పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సహకారంతో పేదల పాలిట పెన్నిధి ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు, అన్నదానం చేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉదయ్ కుమార్, మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఎం ఉమేష్ కుమార్ ఎం పూజ దేవి ఎం యదార్ధ కుమార్ ఎం తిషియన్ ట్రస్టు సభ్యులు, సమాజ సేవకులు జయ శంకర్, ఉదయ్ కుమార్, కన్నా వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న సేవలో బ్రహ్మన్న..!

**కలియుగనాథుడి కమనీయ కళ్యాణంలో జూలకంటి..!...తీర్థ ప్రసాదాలను అందజేసిన బ్రహ్మన్న**

**మాచర్ల మే 23 సూర్య న్యూస్ :** పట్టణంలోని 22వ వార్డులో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ సమేత వేంకటేశ్వరస్వామి,గోదాదేవి వార్ల ఆలయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం కన్నుల పండువగా సాగింది. వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు వేదపండితులు వేద మంత్రోచ్ఛరణలు నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవేరుల సమేతంగా గర్భాలయం కొలువుదీరిన ఆ దేవదేవుడికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ వేద ఆశీర్వచనలతో తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**కలియుగనాథుడి కమనీయ కళ్యాణంలో జూలకంటి...** పట్టణంలోని 2వ వార్డులో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా సాగింది. ఈ కళ్యాణ వేడుకలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయ వెలుపల ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై దేవేరులతో ఆశీనులైన కలియుగనాథుడి కల్యాణ వేడుకలను తిలకించారు. అనంతరం గర్భాలయం కొలువుదీరిన స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ



కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మండల స్థాయి అధికారులతో
## సమీక్ష సమావేశం

**సి.బెళగల్ మే 23 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి వివి రంగనాథ్ బాబు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో





సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హౌసింగ్ పీడీ చిరంజీవి హాజరయ్యారు. మండలంలో గల పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీయరింగ్ అసిస్టెంట్ల సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో హౌసింగ్ ప్రోగ్రాస్, ఐ వి ఆర్ ఎస్ కాల్స్, ఇంటి ఓనర్ ఆధార్ కార్డు నమోదు, స్వర్ణ పంచాయతీలో హౌస్ టాక్స్ నమోదు, యోగ ప్రోగ్రామ్ పైన సమీక్షించారు. ఈ కార్య క్రమములో హౌసింగ్ పీడీ చిరంజీవి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వివి రంగనాథ్ బాబు, సార్, ఎంపీడీవో రాణెమ్మ తహసీల్దార్ పురుషోత్తముడు డిప్యూటి ఎంపీడీవో ఈశ్వర స్వామి హౌసింగ్ ఏఈ సుమంత్ , మండల అధికారులు యోగా గురువులు( ట్రైనర్లు ) సమవేశములో పాల్గొన్నారు.

## రైళ్ల నిలపదలకు చర్యలు తీసుకోవాలి

**కొవ్వూరు మే 23 సూర్య న్యూస్ :**
కొవ్వూరు లోని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ స్వగృహంలో రైల్వే పరిరక్షణ సమితి సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్



నియమితులైన మాజీ మంత్రి కొవ్వూరు ఎమ్మెల్యే కొత్తపల్లి జవహర్ని కలిసి అభినందించారు రైల్వే స్టేషన్ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ కొవ్వూరు రైల్వే స్టేషన్లో రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రైల్వే స్టేషన్ పరిరక్షణ సమితి వినతిపత్రం ఇచ్చారు రైళ్లు నిలుపుదల ఆవశ్యకతను వివరించారు కొవ్వూరు పట్టణ ప్రజల సమితి ఈ సందర్భంగా కొవ్వూరు చుట్టుప్రక్కల ఉన్న ప్రజలకు ప్రయాణం సౌకర్యంగా ఉండాలంటేఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా రైల్వే డి ఆర్ ఎం కి సమన్లు జారీ చేసి కొవ్వూరు లో రైలు హాల్ట్ లను పునరుద్ధరణ కోసంకృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో హాజీబు జగన్నాథరావు,గాదపాటి రామ్మోహన్ రావు, విటి విల్సన్ రాజ్ ,వి వి రావు ,వివిఎస్ మూర్తి,తరుణ్‌కుమార్,రామారావు,టిడియల్ ప్రసాద్ మరియు వైకె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజారెడ్డి 25వ వర్ధంతి వేడుకలు

**పులివెందుల టౌన్ మే 23సూర్య న్యూస్**



పులివెందులలో ఘనంగా వైఎస్ రాజారెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వైయస్ రాజారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి వైఎస్ విజయమ్మ, కుటుంబ సభ్యులు వైఎస్ జయమ్మ. రాజారెడ్డి సమాధుల వద్ద పూలమాల వేసి నివాళులర్పించి, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ జార్జి రెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ, వైయస్ ప్రతాపరెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైయస్ జగన్ వ్యక్తిగత కార్యదర్శి రవి శేఖర్, వైయస్సార్ ట్రస్ట్ ఛైర్మన్ జనార్దన్ రెడ్డి, వైఎస్ఆర్ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఆలయ కార్యనిర్వహణాధికారి


**జగ్గయ్యపేట మే23 సూర్య న్యూస్ :**



పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంకు చెందిన పాపమాంబ వనం (మునేటి అవతల )లో శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి కిషోర్ కుమార్ మామిడి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు ధర్మకర్తల మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### చేంజ్ ఫర్ సొసైటీ టీంకు
## బెస్ట్ బ్లడ్ డోనార్ అవార్డు

**రాయదుర్గం మే 23 సూర్య న్యూస్** రక్త సేవలకు గుర్తింపు సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మి నారాయణ చేతులు మీదుగా చేంజ్ ఫర్ సొసైటీ టీం కు బెస్ట్ బ్లడ్ డోనార్ అవార్డు





రాయదుర్గం పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, రక్తదా ననికి ప్రాధాన్యతనుస్తూ, మూడు రాష్ట్రాలలో అనేక ఆసుపత్రిలలో గర్భిణీ, ప్రమాద బాధిత, తలసేమి యా పిల్లల రక్త అవసరాలు తీరుస్తూ, రక్త సేవలు అందిస్తున్న చేంజ్ ఫర్ సొసైటీ టీం కు తెలంగాణ రాష్ట్ర యాదాద్రి జిల్లా ముత్యార్ మండలం తాటిమట్ల గ్రామ మాతృదేవోభావ పితృదేవోభావ ఫౌండేషన్ వాళ్ళు అందించిన 2025 బ్లడ్ డోనార్ అవార్డు ను చేంజ్ ఫర్ సొసైటీ టీం రోజా భారతి సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మి నారాయణ చేతుల మీదుగా అందుకున్నారు. సేవలను ప్రశాంసిస్తూ ఇంకా గొప్ప కార్యక్రమలు చేయాలనీ అయన ప్రోత్సహించడం సంతోషంగా ఉంది.అని మా సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు ఈ యొక్క సేవా పురస్కారం అంకితం నే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, రెండు రాష్ట్రాలలో రక్త సేవలు అందిస్తున్న పలు గొప్ప సంస్థ యజమానులు పాల్గొన్నారు.

# ఆకలి తీర్చే సైన్యం

**రాయదుర్గం మే 23 సూర్య న్యూస్** అన్నిదానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని చెబుతారు. అందుకే వీరంతా ఆకలిగా ఉన్నవారిని వెతుక్కుంటూ వెళ్లి మరీ కడుపునిండా అన్నం పెడతారు. ఆకలి తీరి సంతృప్తి చెందిన వారి ముఖాల్ని చూసి సంతోషంగా తిరిగొస్తారు. ఆకలి బంధం స్వచ్ఛంద సేవ సంస్థ సేవా భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హనుమంత రాయుడు జన్మదినం సందర్భంగా యాచకులకు అనాధలకు ఆహారపు పొట్లాలను రాయదుర్గం పట్టణంలో అందజేయడం జరిగింది ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం కంటే ఆ డబ్బులతో నలుగురి కడుపు నింపడం ఎంతో గొప్పది ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాగయ్య సేవ భారత ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న యువత సమాజం పట్ల సమాజంలో ఏం జరుగుతుంది ఎలాంటి పరిణామాలు ఎదుర్కొంటున్నాము. మానవసేవే మాధవసేవ అనే గొప్ప మేధావి మాటలు మరిచి యువత పెడదారిన పడుతున్నారు. ఎంతోమంది యాచకులు అనాధలు ఆకలితో అలమటిస్తున్న





చూసి చూడనట్టు కొంతమంది వెళ్తున్నారే తప్ప కనీసం వాళ్లకోసం ఒక రూపాయి కూడా వెచించలేకపోతున్నారు. అలాంటి తరుణంలో స్వచ్ఛంద సేవ సంస్థలు గా ఏర్పడి నలుగురికి మంచి చేయడం కోసం ఉన్నదాంట్లో నలుగురి కడుపు నింపడం కోసం అనునిత్యం పరితపిస్తూ ముందుకు వెళుతున్న సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో చిన్నతనంలోనే బీసీ హాస్టల్ లో చదువుకుంటున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరి అప్పటినుంచి ఇప్పటివరకు గత పదేళ్లకు పైగా బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థుల సమస్యల కోసం అలుపెరగని పోరాటాల రూపొందించి కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి రాష్ట్రస్థాయి వరకు ఎదిగి ఎప్పుడు ఏ అవసరం వచ్చిన ఇటు విద్యార్థులకు అటు ప్రజలకు ప్రతి సమస్యలో తనదైన శైలిలో ఉద్యమాలు రూపొందిస్తూ వారు చేసే పోరాటంలో కేసులు సైతం లెక్కచేయకుండా ఎప్పుడు విద్యార్థుల ప్రజాసమస్యల కోసం అలుపెరగని ఉద్యమాల బాట పట్టిన గొప్ప ఉద్యమకారుడు కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం మరమకులపల్లి గ్రామానికి చెందిన హనుమంత రాయుడు పుట్టినరోజు సందర్భంగా యాచకులకు అనాధలకు వృద్ధులకు ఆహార పొట్లాలను స్వచ్ఛంద సేవ సంస్థలకు అందజేయడం ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విద్యార్థిని విద్యార్థులు. ప్రజా సమస్యల పట్ల ఎప్పుడు స్పందిస్తూ పోరాటాలు నిర్వహించేలా ఉండాలని స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా కోరుకుంటున్నాము.

## కుక్కల దాడిలో...
# గాయపడిన జింక

**ప్రథమ చికిత్స చేసేలోపే ప్రాణాలు కోల్పోయిన జింక**

**యాడికి మే 23 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని తిప్పారెడ్డి పల్లె పొలాల వద్ద ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి అనే రైతు కౌలుకు పొలం తీసుకొని పొలం పనులు చేస్తూ ఉండగా కొన్ని కుక్కలు జింకల సమూహాన్ని చుట్టుముట్టి వేటాడుతుండగా చూసి కుక్కలను చెదరగొట్టడం జరిగింది. గాయపడిన జింకను ఆసుపత్రికి తరలించాలన్న ఉద్దేశంతో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులైన బండారు బాలకృష్ణ, బడిగించల వేణు , బండారు ధనుంజయ సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి పొలం దగ్గరికి ఆటో తీసుకువెళ్లి జింకను పశువుల ఆసుపత్రికి తరలించడం జరిగింది. పశువుల ఆసుపత్రిలో వెటర్నరీ డాక్టర్ సుబ్బారెడ్డి స్పందించి తన సిబ్బందిని ప్రథమ చికిత్స అందించాలని ఆదేశించారు. కానీ దురదృష్టవశాత్తు ప్రథమ చికిత్స అందిస్తుండగానే జింక చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులు ఎఫ్ ఎస్ ఓ వి నారపరెడ్డికి సమాచారం అందించడం జరిగింది. వారు తమ సిబ్బంది ఎఫ్.బి.ఓ ఈ నారాయణరెడ్డి యాడికి ఏ.బీ.వో డి తిమ్మప్ప జక్కలచెరువు తో కలిసి యాడికి గ్రామానికి వచ్చి కుక్కల దాడిలో జింక గాయపడిన ఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం చనిపోయిన జింకకు పంచనామా నిర్వహించి పై అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. పై అధికారుల సూచన మేరకు జింకను దహనం చేయడం జరిగిందని ఫారెస్ట్ ఆఫీసర్ తెలియజేశారు.









## ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శనంలో
# ప్రజల సమస్యలపై తక్షణ స్పందన

**ప్రతి పౌరుడి సమస్యను మనదిగా భావిస్తాం - హరీష్ బాబు**

**ధర్మవరం మే 23 సూర్య న్యూస్:** ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజాదర్బార్‌కు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు ఈ ప్రజాదర్బార్‌ను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు, వాటికి తక్షణమే పరిష్కార మార్గాలు సూచించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మౌలిక సదుపాయాల కొరత, పింఛన్ పునరుద్ధరణ, హౌసింగ్ పథకాల్లో జాప్యం, డ్రైనేజ్, రోడ్లు, మంచినీటి సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ గోడును వినిపించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్క పౌరుడి సమస్యను మనదిగా భావించి, పరిష్కారం కోసం నిస్వార్థంగా కృషి చేయడమే భారతీయ జనతా పార్టీ ధ్యేయం. మన నేత సత్యకుమార్ యాదవ్ మార్గదర్శనంలో ప్రజల సమస్యలను అధికార యంత్రాంగ దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపడతాం, అని పేర్కొన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి విజ్ఞప్తిని లిఖితపూర్వకంగా నమోదు చేసి, సంబంధిత శాఖలకు ఫార్వర్డ్ చేయడం జరిగింది. కొన్ని అత్యవసర అంశాలపై వెంటనే స్పందించి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన ప్రజలు ఈ కార్యక్రమాన్ని సత్కరించి, తమ సమస్యలు వినిపించే అవకాశం కల్పించినందుకు బీజేపీకి కృతజ్ఞతలు తెలిపారు.





## వీధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి / ఎయిడ్స్‌పై
# అవగాహన కార్యక్రమం

**హిందూపురం మే 23 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు



నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అనిల్ కుమార్ కళా బృందం తో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమములో భాగముగా వీధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గుర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గుర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గుర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017 గుర్చి ప్రజలకు అనిల్ కుమార్ కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో పరిగి పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ స్వరూపరెడ్డి మరియు స్టాఫ్,జోనల్ సూపర్వైజర్ వెంకట్,లింక్ వర్కర్ జబీరూన్,శ్రీలేఖ,అలాగే కళాకారులు రమేష్ , రమ్యశ్రీ , వెంకటేష్,లలిత, జాన్ పాల్, అంజి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు అర చేయి కూడా....
# ఆయుధం అవుతుంది : పరిటాల శ్రీరామ్

**ధర్మవరం మే 23 సూర్య న్యూస్:** యుద్ధం తప్పదన్నప్పుడు అర చేయి కూడా ఆయుధంగా మారుతుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ధర్మవరంలో నియోజకవర్గ మినీ మహానాడు అట్టహాసంగా సాగింది. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ నగర్ లోని మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అభిమానులు పరిటాల శ్రీరామ్ కి గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎన్టీఆర్, పరిటాల రవి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఇటీవల ఉగ్రవాదుల దాడిలో మరణించిన పెహల్గామ్ మృతులకు, యుద్ధంలో అమరులైన సైనికులకు కూడా నివాళులర్పించారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ పచ్చ కండువా అంటే వ్యసనం అని. దానిని ఒక్కసారి పట్టుకుంటే వదలలేని విధంగా బంధం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రం గురించి చెప్పాలంటే 1983కు ముందు తర్వాత అని చెప్పాలన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తర్వాతనే దేశంలో తెలుగోడి సత్తా తెలిసిందని.. చరిత్రలో మన పార్టీకి ఒక పేజీ వచ్చిందన్నారు. ఎన్టీఆర్ తర్వాత పార్టీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో మెట్లు ఎక్కించి అభివృద్ధి బాటలో నడిపారని తెలిపారు. ప్రస్తుతం నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలంగా మారిందన్నారు. ఐదేళ్ల పాటు వైసీపీ రాక్షస పాలనలో పార్టీ నాయకులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల పక్షాన పోరాడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. మనం ధర్మవరం ఎమ్మెల్యే అవ్వాలని పోరాడలేదని.. వైసీపీ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే పని చేశామన్నారు. అయితే గత 11నెలలుగా జరుగుతున్న సంఘటనలను చూసినప్పుడు ఇలాంటి భయాందోళనకు గురి కావద్దని, మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చూసిన వాటికంటే ఇవి గొప్పవి, పెద్దవి కాదన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని.. అందరికీ మంచి జరిగే రోజు వస్తుందని భరోసా ఇచ్చారు. అయితే కొందరు అడుగులకు మడుగులు ఒత్తుతూ.. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ ఎవరు చూడలేదు అన్నట్టు వ్యవహరిస్తుంటారని.. అలాంటి వారిని మర్చిపోమన్నారు. ప్రతి ఒక్కరూ ఓపిగ్గా ఉండాలన్నారు. ధర్మవరం నాకు ఎంతో ఓపిక నిచ్చిందని.. కానీ నాలో ఉన్న ఒరిజినల్ మాత్రం అలానే ఉందన్నారు. అవసరమైతే అరచేయి కూడా ఆయుధంలా ఉంది.. యుద్ధం తప్పదన్నప్పుడు ఆ ఆయుధం కూడా వాడాల్సి ఉంటుందన్నారు. అప్పుడు డబుల్ గేమ్ ఆడేవాళ్ల దగ్గర నుంచే మొదలు పెడతామన్నారు. గ్రామాల్లో నాయకుడు మాట చెల్లుబాటు కాలేదంటే అది మరణంతో సమానమని.. మీరు గ్రామాల్లో స్వేచ్ఛగా కార్యాలయాలకు వెళ్లి ప్రజల కోసం పని చేయించుకోవాలన్నారు. పరిటాల రవి స్ఫూర్తిగా మనం ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అవసరమైతే ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. నా కోసం పని చేసిన వారినెవర్నీ మర్చిపోలేదని.. నా గుణం అలాంటిది కాదన్నారు. మీరు తప్పు చేసినా.. ఒప్పు చేసినా.. మీ వెంట ఉండాల్సింది నేనేనని శ్రీరామ్ వ్యాఖ్యానించారు. ఎవరో మాట్లాడే మాటలకు ఢీలా పడవద్దని.. ధైర్యంగా ముందుకు వెళ్లాలన్నారు. వైసీపీ నాయకులు అభివృద్ధి విషయంలో సలహాలు ఇస్తే తీసుకుంటాం కానీ.. ఇష్టమొచ్చినట్టు గతంలో లాగా చేస్తామంటే ఊరుకునేది లేదని శ్రీరామ్ హెచ్చరించారు. ఇటీవల పద్మభూషణ్ అవార్డు దక్కించుకున్న ఎమ్మెల్యే బాలకృష్ణకు నియోజకవర్గం తరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు శ్రీరామ్ తెలిపారు. శనివారం జరిగే మినీ మహానాడు, కడపలో జరిగే మహానాడుకు పెద్దఎత్తున కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మరోవైపు పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప మాట్లాడుతూ ధర్మవరంలో కూటమి గెలుపు కోసం టీడీపీ కార్యకర్తలు చేసిన కష్టాన్ని ఎవరూ మరువలేరన్నారు. వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, పరిటాల శ్రీరామ్ అండగా ఉంటారన్నారు. ఆరోజు పరిటాల శ్రీరామ్ వైసీపీని ధైర్యంగా ఎదుర్కొని కూటమి గెలుపులో కీలక పాత్ర పోషించారన్నారు. శ్రీరామ్ ఆధ్వర్యంలో ఇక్కడ పార్టీ మరింత బలంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య, పరిటాల సుమన్, సంద రాఘవ, విజయ చౌదరి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సంకారపు జయ శ్రీ, జింకా పురుషోత్తం, పురుషోత్తం గౌడ్, చిగిచెర్ల ఓబిరెడ్డి, మద్దిలేటి, భీమా నేని ప్రసాద్ నాయుడు, జింక రాజన్న, వేణుగోపాల్ రెడ్డి, మాధవ రెడ్డి, తుమ్మల సూరి, మనోహర్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.







## పెళ్లి అనే పవిత్ర బంధం దేవుడు కల్పించిన
# ఓ గొప్ప వరం

**నూతన వధూవరులను ఆశీర్వదించిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

**హొలగుండ మే 23 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఇంగళహాల్ గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ప్రహ్లాద్ రెడ్డి సోదరుడి కుమారుని వివాహ కార్యక్రమానికి



వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే హొలగుండ మండలంలోని కోగిలతోట గ్రామానికి చెందిన జెడ్పిటిసి కుటుంబానికి చెందిన కురువ శేషప్ప మరియు గాధి లింగప్ప కుమారుల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి పెళ్లి అనే పవిత్ర బంధం దేవుడు కల్పించిన ఓ గొప్ప వరం అని ఆయన పేర్కొంటూ, నూతన వధూవరులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో, ఆనందంతో నిండిన దాంపత్య జీవితం వారు గడపాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ మరియు కార్పొరేటర్ సత్యనారాయణమ్మ, వైయస్ఆర్ కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు హోలిగేర కేశం వెంకట రెడ్డి, ఆస్పరి యం.పి.పి. భర్త రామాంజినేయులు, సర్పంచులు వెంకట రామిరెడ్డి, విరూపాక్షి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, యక్కోబప్ప, గురుధన్ రెడ్డి, వెంకటరెడ్డి, మరియు నాయకులు మేఘనాథ్ రెడ్డి, రామిరెడ్డి, పార్థసారధి, చంద్రశేఖర్, కమ్మిరెడ్డి, అశోక్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, మరియు తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



## కార్మికుల సమస్యలపై విజయం సాధించిన
# ఎన్ఎంయుఏ సంఘం నాయకులు

**ధర్మవరం మే 23 సూర్య న్యూస్:** ఆర్టీసీ కార్మికుల సమస్యల కోసం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ వారు గత కొంతకాలంగా పోరాటాలను నిర్వహించారు. ఇందులో భాగంగా 01/2019 సర్కులర్ పై పలు పోరా టాలు చేసి తుదకు విజయం సాధించడం జరిగిందని రీజనల్ నాయకులు ఎస్. ఎం. సాబ్, మోహన్, డిపో చైర్మన్ హనుమాన్, అధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఎన్ఎంయూ ఏ ఉద్యోగులు అందరూ కలిసికట్టుగా పోరాడినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలను గేట్ మీటింగ్ నందు తెలియజేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఏదైనా తప్పిదాలు జరిగినప్పుడు చిన్న కారణాన్ని కూడా సస్పెన్షన్, జరిమానా, రిమూవల్ చేయడానికి నిరసిస్తూ తాము పోరాటాలను చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పలు పర్యాయాలు యాజమాన్యముకు వినతి పత్రాలు, కూడా అందజేసి పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, రిలే దీక్షలను చేయడం జరిగిందన్నారు. తదుపరి ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగ సంఘం నాయకులను చర్చలకు పిలవడం జరిగిందని, అందుకే సర్కులర్ నెంబర్ 01/2019 ద్వారా అమలు చేస్తామని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం స్వీట్స్ ను పంపిణీ చేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు శంకరయ్య ,వైవిఆర్ రెడ్డి, గోపాల్, నారాయణస్వామి, నాయక్ అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.



### నాటు సారాయిపై ఆకస్మిక దాడులు – ఇద్దరు మహిళలు అరెస్ట్

**తూర్పుగోదావరి /దేవరపల్లి మే 22సూర్య న్యూస్:** మండలంలో నాటు సారాయి విక్రయాలపై ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల సందర్భంగా కృష్ణంపాలెం గ్రామంలో నాటు సారాయి అమ్ముకాలు చేస్తుండగా జక్కంసెట్టి సత్యవతి అనే మహిళను అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుంచి 5 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా సంగాయిగూడెం గ్రామంలో మల్లిపూడి కాంతమ్మ అనే మహిళను అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుండి కూడా 5 లీటర్ల నాటు సారాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడులపై వివరాలు వెల్లడించిన ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, నాటు సారాయి తయారీ, అమ్మకాలు, అలాగే అక్రమ మద్యం వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ప్రొహిబిషన్ %d% ఎక్సైజ్ సబ్‌ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# పైలాన్ ధ్వంసం కేసులో 41 నోటీస్

**శుక్రవారం పోలీసులు విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే...6:30 గంటసేపు విచారించిన టూ టౌన్ పోలీసులు**

**నెల్లూరు మే 23 సూర్య న్యూస్:** ఇటీవల కాలంలో పైలాన్ ధ్వంసం కేసు లో పట్టణానికి చెందిన 12 మంది పై కావలి రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించిన సంగతి తెలిసిందే..ఈ కేసులో 8 వ ముద్దాయి అయినటువంటి కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై కూడా కేసు నమోదు జరిగింది.. ఈ విషయమై గురువారం రెండో పట్టణ పోలీసులు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కు శుక్రవారం విచారణకు హాజరు కావాలని 41ఏ నోటీస్ వాట్సాప్ ద్వారా పంపించడం జరిగింది. శుక్రవారం ఉదయం కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చెప్పినట్టే తన నాయకులు కార్యకర్తలు కలిసి బైక్ పై ర్యాలీగా వెళ్లి కావలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరయ్యారు... ఉదయం 11:15 నిమిషాల నుండి సాయంత్రం ఐదు గంటల 20 నిమిషాల వరకు కావలి మాజీ ఎమ్మెల్యే ను ముగ్గురు సీఐలు అయినటువంటి సిఐ రాజేశ్వరరావు సిఐ గిరిబాబు సిఐ ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో ముగ్గురు ఎస్సైల సమక్షంలో విచారించారు... విచారణకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సాయంత్రం ఐదు గంటల 20 నిమిషాలకు బయటకు వస్తూ మీడియాతో మాట్లాడారు. పైలాన్ ధ్వంసం పై పలు ప్రశ్నలు అడిగారని వాటికి పోలీసులకు సహకరిస్తూ సమాధానం అందించానని తెలిపారు. తనను ఆదరించి ఇప్పటివరకు ఎండను సైతం లెక్కచేయకుండా తన కోసం ఎదురుచూసిన ప్రతి నాయకుడికి కార్యకర్తకి అభిమానులకి ధన్యవాదాలు తెలిపారు.... కూటమి ప్రభుత్వం చేసే అన్యాయాలను ఎప్పటికప్పుడు దీటుగా ఎదుర్కొనేందుకు వైఎస్ఆర్పిపి సిద్ధంగా ఉందన్నారు. అలాగే వైఎస్ఆర్పిపి ఎప్పుడు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





సూర్య

శనివారం 24 మే, 2025

## ఆర్టీసీ బస్టాండ్ లలో మెరుగైన
# వసతులు కల్పించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 23సూర్య న్యూస్:** జిల్లా పరిధిలోని 7 ఆర్టీసీ బస్టాండ్ లలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి డిపో



మేనేజర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బస్టాండ్లలో వసతుల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఏడు బస్టాండ్ లలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిపో మేనేజర్లను ఆదేశించారు. ప్రతిరోజూ దాదాపు 1, 20,000 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తుంటారని ... బస్టాండ్ లలో అందుకు తగ్గ వసతులను ఏర్పాటు చేయాలని %ఖూూ, ఱ×మీూ% లను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ బస్టాండ్ లో త్రాగు నీటి సౌకర్యం, పరిశుభ్రమైన టాయిలెట్స్ సౌకర్యం తదితర స మెరుగైన సదుపాయాలను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్ద బస్టాండ్లలో వాటర్ బబుల్స్ అవసరానికి తగినట్లు అధిక ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బస్టాండ్ ఆవరణను పరిశుభ్రంగా వుంచాలని డిపో మేనేజర్లను సూచించారు. బస్టాండ్ లలో నిరుపయోగంగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి అందుకు తగ్గ మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నంద్యాల ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా, డిపో అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించిన...
# ఆర్టీసీ ఎండీ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**హిందూపురం మే 23 సూర్య న్యూస్:** నేషనల్ మాజ్దూర్ యూనిటీ హిందూపురం డిపో డిపో గేట్ మీటింగ్ నందు 01/2019సర్క్యులర్ ఎన్ ఎం యు ఏ సాధించిన విజయం





గురించి తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ,ఎండి , ఈడి,( ఏ)కి అభినందనలు తెలియ జేయడం జరిగింది. అదే విధంగా ఈ మీటింగ్ నందు ఎన్ఎంయుఏ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేకంగా కృషి చేసి విజయం సాధించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయం లో ఎన్ ఎం యు ఏ ఉద్యోగులు అందరూ కలిసికట్టుగా పోరాడినందుకు వారికి కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గేట్ మీటింగ్ నందు రీజీనల్ నాయకులు పి .రాజారెడ్డి ,విజయలక్ష్మి ,వలిసాబ్ జె. రవికుమార్, డీపో,అద్యక్ష, కార్యదర్సులు ఆర్.రంగనాథ్, సి.వేంకటేసులు ,బాబా ఫకృద్దీన్,డిపోలోని ఉద్యోగులు భారీగా హాజరై స్వీట్స్ అందరికీ పంచి అనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్ర నాయకత్వం అహర్నిశ కృషికి ఫలితంగా 1/ 19 కూలర్ అన్ని డిపాలలో అమలయ్యే విధంగా ఉత్తర్వులు ఇచ్చిన సందర్భంగా హిందూపురం డిపోలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకొని విజయోత్సవాలు నిర్వహించారు, అదేవిధంగా డిపో మేనేజర్ శ్రీకాంత్ ని కలిసి స్వీట్ల బొకేలతో సత్కరించారు, కొత్త ఎస్టిఐగా బాధ్యత స్వీకరించిన తిరుమలేష్ ని డిపో కమిటీ సత్కరించారు.

## టిడిపి ఇంచార్జ్ కార్యాలయంలో
# ప్రజా వేదిక ఏర్పాటు

**టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘువేంద్ర రెడ్డి**



**మంత్రాలయం మే23 సూర్య న్యూస్** మండల పరిధిలోని మాధవరం గ్రామం లో శుక్రవారం ప్రజావేదిక కార్యక్రమాన్ని మధ్యాహ్నం 1"గం"నుండి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘువేంద్ర రెడ్డి ప్రజల వద్ద నుంచి దరఖాస్తుల స్వీకరించడం జరిగింది.దీనికి సంబంధించిన ప్రధానంగా రోడ్లు తాగునీటి సమస్య భూములకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధించిన సహాఅధికారి కి పంపించి వాటిని పరిష్కరించాలని సూచించడం జరిగిందన్నారు. అలాగే వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలకు సంబంధించి అన్ని విషయాలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన ఏర్పాటు చేస్తామని సమస్యలు పరిష్కరిస్తామని ఇంచార్జ్ రాఘువేంద్ర రెడ్డి ప్రజావేదిక సందర్భంగా తెలిపారు.

## రెండవ రోజు మునిసిపల్ కార్యాలయం రోడ్ నందు
# అంతర్జాతీయ యోగా మాసోత్సవ వేడుకలు

**హిందూపురం మే 23సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగాంధ్రాలో భాగంగా రెండవ రోజు హిందూపురం పట్టణంలో మునిసిపల్ ఆఫీస్ రోడ్



నందు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దిన మాసోత్సవ ప్రారంభ వేడుకలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకుంటాయి. దీర్ఘకాలికమైన అనారోగ్యాల నుండి బయట పడుతారు. ఆతురత తగ్గి, ఓర్పు పెరిగి, కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా సెక్రటరీ బద్రీనారాయణ, జాయింట్ సెక్రటరీ, మహేంద్ర, బాలాజీ, పీడీ లోక్ నాథ్, మునిసిపల్ ఇంజనీర్ దస్తగిరి, ఇంచార్జి డి .ఈ.ఈ. ఆనందరాజు, మునిసిపల్ అధికారులు మరియు మెప్మా సీఓలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం పూర్తిగా అరికట్టేందుకు విస్తృతంగా
# అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి

**జూన్ ఒకటవ తేదీ నుండి 26 వ తేదీ వరకు కార్యక్రమాల నిర్వహణ:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

**కర్నూలు మే 23 సూర్య న్యూస్:** జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం పూర్తిగా అరికట్టేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నషా ముక్త్ భారత్ అభియాన్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వము నషా ముక్తభారత్ అభియాన్ పథకం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. 13 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలు మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అధ్యయనాల్లో తేలినందున, పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు జరగాలని కలెక్టర్ తెలిపారు. బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ లలోనూ రాత్రి సమయాల్లో పార్కులు , ఓపెన్ ప్లేసెస్ , ఫ్లై ఓవర్ల లాంటి ప్రదేశాలలో కూడా ఉంటారని,వారిపై గట్టిగా నిఘా పెట్టి వారిని రిహాబిలిటేషన్ సెంటర్ లకు తరలించి చికిత్స అందించే విధంగ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మత్తు పదార్థాలను వినియోగించే వారిని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ప్రత్యేక వార్డులో ఉంచి వారికి, మంచి వైద్య సౌకర్యాలు, కౌన్సిలింగ్ చేసి వారిని తిరిగి మత్తుపదార్థాల వైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని జి జి



హెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. మత్తు పదార్థాలు వాడుతున్న వారికి వాటి నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా యోగా , ఫుట్ బాల్, వాలీబాల్ క్రీడలలో పోటీలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిఎస్ డి ఓను ఆదేశించారు. జూన్ 1 వ తేదీ 7 వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని,ఇందులో ఎన్ ఎస్ ఎస్ , స్కౌట్స్ , ఎన్ సిసి , యూనివర్సిటీ, కాలేజీ విద్యార్థులు కూడా పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే వర్క్ షాప్ లు కూడా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీ నుండి జూన్ 14 వ తేదీ వరకు వాల్ పెయింటింగ్స్, పోస్టర్లు తయారు చేయించి యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్లలో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు. జూన్ 15 వ తేదీ నుండి జూన్ 21 వ తేదీ వరకు చర్చలు , కాంపిటీషన్స్, సెమినార్లు, వెబ్ నార్ లు నిర్వహించాలని ఆర్ఐఓ , డి వి ఈ ఓ ను ఆదేశించారు. జూన్ 22వ తేదీ నుండి జూన్ 26 తేదీ వరకుకర్నూలు మున్సిపల్ కమిషనర్ ,కమ్యూనిటీ మెంబర్స్ , స్వచ్ఛంద సంస్థల ద్వారా అవగాహన ర్యాలీలు, సంతకాల సేకరణ, బైక్ ర్యాలీలు తదితర కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 26 వ తారీకున ప్రతి కార్యాలయంలో, ప్రతి స్కూల్, కాలేజీ యూనివర్సిటీలో మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఏడి డిజేబుల్డ్ రయీస్ ఫాతిమా, లీగల్ సెల్ అడ్వకేట్ హేమలత, మెప్మా పీడీ నాగ శివలీల ,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ ఓ డాక్టర్ శాంతి కళ ,ఐ సి డి ఎస్ పి డి నిర్మల, డిఇఓ శామ్యూల్ పాల్, డిఎస్పి బాబు ప్రసాద్, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసులు, డి ఆర్ డి ఎ పి డి రమణారెడ్డి ,ఏపిడి శ్రీధర్, డి వి ఈ ఓ సురేష్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాచేపల్లి తండాలో ఫ్రీ మ్యాన్ డ్రై షోయింగ్
# పిఎండిఎస్ కార్యక్రమం

**దేశ నాయక్ పొలంలో ఫ్రీ మెన్ డ్రై షోయింగ్ కార్యక్రమం**

**ఆళ్లగడ్డ మే 23 సూర్య న్యూస్:** మండలం లో బాచేపల్లి తండాలో మూడే దేశ నాయక్ పొలంలో ఫ్రీ మ్యాన్ డ్రై షోయింగ్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం



సి ఆర్ పి అధికారి పి బాలస్వామి ఏపీ సీఎం ఎఫ్ ఐ సి ఆర్ పి లక్ష్మీబాయి మరియు లీడ్ ఫార్మర్ ఏం దేశం నాయక్ పాల్గొన్నారు పి బాలస్వామి మాట్లాడుతూ చాలా రకాల ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు ముఖ్యంగా దేశ నాయక్ పొలంలో ఫ్రీ మెన్ డ్రై షోయింగ్ చల్లడం జరిగింది ఇందులో కార్బన్ శాతం పెరుగుతుంది అన్ని పోషకాలు సమృద్ధిగా మొక్కకు అందుతుంది ఇందులో 30 రకాల విత్తనాలు బీజామృతంతో విత్తన శుద్ధి చేసి చల్లుకోవాలి ఎందుకంటే మనం షాప్ నుండి తెచ్చేటప్పుడు విత్తనాల నిల్వ కోసం కెమికల్ వాడుతారు ఆ కెమికల్ పోవడం కోసం బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకుంటే అందులో ఉన్న కెమికల్స్ క్లీన్ అవుతుంది తద్వారా మన భూమి మీద ఉన్న చీమలు చీడపీడల నుండి బీజామృతం కాపాడుతుంది ఈ పిఎండిఎస్ వేసుకోవడం వలన భూసారం పెరుగుతుంది భూమి గుండ్ల బారుతుంది 30 రకాల విత్తనాలు నవధాన్యాలు అనగా కంది, శనగలు, రాగులు, కొర్రలు, సామాలు, మినుములు, నూగులు, అరికెలు, జొన్నలు, మొక్కజొన్న, ఆవాలు, ధనియాలు, పొద్దుతిరుగుడు, ఆముదం, వేరుశనగలు, పిల్ల పెసర్లు, పెసర్లు, మినుములు, జిలుగలు, వంకాయలు, మొదలైన 30 రకాల విత్తనాలను శుక్రవారం నాడు మూడే దేశ నాయక్ పొలంలో చల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు మరియు పకృతి వ్యవసాయ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

## పుట్టినరోజు సందర్భంగా...
# అన్నదాన కార్యక్రమం

**ధర్మవరంమే 23 సూర్య న్యూస్** పట్టణం కి చెందిన రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో సన్నప్ప గారి యశ్వంత్, పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు



సహకారంతో ధర్మవరం రైల్వేటేషన్ కొత్తపేట చుట్టుపక్కల 80 మందికి,అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు కన్నా వెంకటేష్, మాట్లాడుతూ ధర్మవరం పట్టడానికి చెందిన గాంధీనగర్ హర్ష ఏజెన్సు సనప్ప గారి రాము, కుమారుడైన సన్నప్ప గారి యశ్వంత్, పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సహకారంతో ధర్మవరం రైల్వే స్టేషన్ కొత్తపేట చుట్టుపక్కల దాదాపు 80 మందికి అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శివ , మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సనప్ప గారి రాము, కుమారుడైన సన్నప్ప గారి, యశ్వంత్, ట్రస్ట్ సభ్యులు కేత లోకేష్, శివ, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి



**గోనెగండ్ల మే 23 సూర్య న్యూస్** మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామంలో నివాసం ఉంటున్న మందకల్, రంగప్ప పక్కపక్క ఇళ్లలో ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో వీరి పిల్లలు ఇంటి దగ్గర ఉండకుండా తల్లిదండ్రులతో కూలీ పనుల వద్దకు వెళ్లారు. అక్కడే ఆడుకుంటూ పక్కనే ఉన్న ట్యాంకులోకి ఈతకోసం దిగారు. లోతు ఎక్కువ ఉండటంతో ఊపిరాడక మధుప్రియ(14), మంజుల(13) మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**పామిడి మే 23 సూర్య న్యూస్ :** సామాజిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం పామిడి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, డాక్టర్లు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉండడం, వివిధ సేవ లు ఎలా అమలు చేస్తున్నారు, రోగులతో కూడా మాటా ్లడడం జరిగిందన్నారు. ఆసుపత్రికి ఎక్కువమంది రోగులు వస్తున్నారని లక్ష్యానికన్నా 120 శాతం ఎక్కువ చేస్తున్నారని, శస్త్రచికిత్సలు, సర్జికల్ ప్రొసీజర్స్ పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. నెలరోజుల క్రితమే ఆస్పత్రికి గైనకాలజిస్ట్ ని నియమించడం జరిగిందని, ఆస్పత్రిలో స్కానింగ్ పెరగాలని, డెలివరీలు నెలకి 30 జరగాలన్నారు. పర్యవేక్షణలో లోపదోషాల పట్ల డిసిహెచ్ఎస్ కి కొన్ని సూచనలు జారీ చేశారు. ఇక్కడ ఫార్మసీలో కొన్ని డేటా అప్డేషన్ ఎప్పటికప్పుడు లేదని, వైద్య సేవలకు సంబంధించి కూడా అప్డేషన్ చేస్తే ప్రజలకి కొన్ని లాభాలు వస్తాయని ఆస్పత్రికి కూడా ఆర్థిక సహాయం వస్తుందన్నారు. జిల్లాలోని అన్ని సిహెచ్సిలలో కూడా డైట్ కాంట్రాక్ట్ ఫైనలైజ్ చేస్తామన్నారు. జిల్లాలో వివిధ సిహెచ్సిలు, ఏరియా ఆస్పత్రులలో కూడా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని,







ఇందుకు సంబంధించి వారికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు సజావుగా చేరుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వాటర్ సంప్ ని, తాగునీటి ట్యాంక్ ని, పోస్ట్మార్టర్ గది, బయో మెడికల్ వేస్ట్ రూమ్, మందులు ఇచ్చు గది, ఫార్మసి స్టోర్ రూమ్, ఓపి, ఆపరేషన్ థియేటర్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, పీడియాట్రిక్ వార్డ్, మాత శిశు కేంద్రం, తదితర వార్డులను జిల్లా కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, బయోవేస్ట్ ని కాల్చరాదన్నారు. రోగులతో మాట్లాడుతూ వైద్యులు ఎలా చూసుకున్నారు, ఎలాంటి వైద్యం చేశారు, ఎప్పుడు వచ్చారు, వైద్య సేవలు ఎలా అందిస్తున్నారు, మందులు అన్ని ఇస్తున్నారా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అదనంగా పీడియాట్రిక్ బెడ్లను ఏర్పాటు చేయాలని రోగులు కోరగా, నర్స్ ల రూమ్ ఒకటి తగ్గించి అక్కడ అదనంగా బెడ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శానిటేషన్ సిబ్బందికి శుభ్రం చేసేందుకు అవసరమైన మెటీరియల్ ఇవ్వాలన్నారు. ఆస్పత్రిలో లోపదోషాలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, మెడికల్ అధికారి డా.శివకార్తీక్ రెడ్డి, డా.మహేష్, హెడ్ నర్స్ శివకుమారి, డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వైయస్ఆర్‌సీపీ కార్యకర్త హరికృష్ణకు
# పార్టీ నేతల పరామర్శ

**పోలీసులు కేసులు పెట్టాలి కానీ ఇంత దారుణంగా హింసిస్తారా..!**

**ఏపీలో రెడ్ బుక్ పాలనను పక్కనపెట్టకపోతే పోరాటం తప్పదు**



**పల్నాడు బ్యూరో మే 23 సూర్య న్యూస్ :** జిల్లా లో గురజాల సబ్ జైల్‌లో ఉన్న వైయస్ఆర్‌సీపీ కార్యకర్త ఉప్పుతల హరికృష్ణను ములాకత్ ద్వారా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి రాంబాబు, గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, డాక్టర్ చింతలపూడి అశోక్, కె.వి.మురళీధర్ రెడ్డి పరామర్శించారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సీపీ నేత ఉప్పుతల యల్లయ్య కుమారుడు హరికృష్ణని దాచేపల్లి సీఐ పి.భాస్కరరావు దారుణంగా కొట్టి అనంతరం న్యాయమూర్తి ముందు హాజరుపరచడం, గురజాల సబ్‌జైల్‌కు రిమాండ్‌కు పంపిన నేపద్యంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గురజాల సబ్ జైల్‌లో హరికృష్ణను పరామర్శించారు.

**పోలీసులు కేసులు పెట్టాలి కానీ ఇంత దారుణంగా హింసిస్తారా**
**– మాజీ మంత్రి అంబటి రాంబాబు**

ఈ రోజు ఉదయమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఫోన్ చేసి హరికృష్ణ విషయం మాట్లాడారు, మేం గురజాల వచ్చి సబ్‌జైల్‌లో ఉన్న హరికృష్ణను, చల్లా ప్రేమ్‌కుమార్ ఇద్దరినీ పరామర్శించామన్నారు. హరికృష్ణను కొట్టిన విషయంలో కొన్ని విషయాలు మీడియా ముందు చెప్పాలంటే సిగ్గుగా ఉందని, పోలీసులు దారుణంగా చిత్రహింసలు పెట్టారని, చెప్పుకోలేని చోట అతి క్రూరంగా హింసించారన్నారు. ఉదయం 4 గంటలకు పోలీసులు టీడీపీ నాయకుడు జానీ బాషా కారులో తంగెడ వెళ్ళి పోలీస్ స్టేషన్‌కు రమ్మని బలవంతంగా దాచేపల్లి తీసుకొచ్చి సీఐ భాస్కర్ దారుణంగా కొట్టాడని, పోలీసులు కేసులు పెట్టాలి కానీ ఇంత దారుణంగా హింసిస్తారా అని ప్రశ్నించారు. గతంలో పాలేటి క్రిష్ణవేణిని ఇలాగే ఇబ్బందులు పెట్టారని గుర్తు చేశారు. తంగెడ నుంచి హరికృష్ణ తెలంగాణ వెళ్ళిపోయి లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు, కానీ పండుగ రోజని ఇక్కడికి వస్తే ఇలా దారుణంగా హింసించి చివరికి జైలుకు పంపారని, హరికృష్ణకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మేం ఉన్నత న్యాయస్థానానికి వెళ్ళి న్యాయం జరిగేలా చూస్తాం, సీఐ పొన్నూరు భాస్కర్ ఇంత దారుణంగా వ్యవహరిస్తాడా, అతనికి ఇది కొత్తకాదని తెలిసింది, కాకీ బట్టలు వేసుకుంటే రౌడీలా ప్రవర్తిస్తావా, భాస్కర్, ముందు నీపై 307 కేసు పెట్టాలని, నీపై కూడా ప్రైవేట్ కేసు వేస్తాం, పోలీస్ శాఖ తక్షణమే ఆయన్ను సస్పెండ్ చేయాలన్నారు. డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోకపోతే మేం చట్టపరంగా ఏం చేయాలో అది చేస్తాం. తేలుకుట్లకు చెందిన చల్లా ప్రేమ్‌కుమార్ పక్క రాష్ట్రంలో ఉంటే సారా అమ్ముతున్నాడని అక్రమ కేసుపెట్టి జైల్లో వేశారని, ఇలాంటి కేసులకు భయపడేది లేదు, పోలీసుల్లో భాస్కర్ లాంటి తలబిరుసు సీఐలకు చెబుతున్నాం, చిలకలూరిపేటలో సుబ్బనాయుడు ఇలాగే వ్యవహరించాడని, మేం అధికారంలోకి రాగానే మీ సంగతి చూస్తాం, అవసరమైతే సుప్రింకోర్టుకు వెళతామని అన్నారు.

**పశువులాగా సీఐ వ్యవహరించాడు, సిగ్గుతో తలదించుకోవాలి**
**– నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

హరికృష్ణను దాచేపల్లి సీఐ భాస్కరరావు క్రూరంగా హింసించి, ఒక పశువులాగా సీఐ వ్యవహరించాడని,సిగ్గుతోతలదించుకోవాలన్నారు. మీరు తప్పులు చేస్తే కేసులు పెట్టి కోర్టులో హాజరుపరచాలి అంతేకానీ ఇదంతా ఎందుకు చేశారని, సీఐ భాస్కరరావును తక్షణమే సస్పెండ్ చేయాలని, ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది, జనం తిరగబడే సమయం వచ్చిందని, పోలీస్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలన్నారు. తప్పుడు కేసులు పెట్టి టీడీపీ నాయకులు వేధిస్తున్నారని, పైగా కేసులు మాఫీ కావాలంటే లక్షల రూపాయలు ఇవ్వాలంటూ బెదిరిస్తున్నారని, పోలీస్ వ్యవస్థకే సీఐ భాస్కర్ మచ్చలాంటి వాడని అన్నారు.


**ఏపీలో రెడ్ బుక్ పాలనను పక్కనపెట్టకపోతే పోరాటం తప్పదు**
**– వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి రోజూ దారుణాలు జరుగుతూనే ఉన్నాయని, ప్రజలను కాపాడాల్సిన పోలీసులే ప్రజలను చిత్రహింసలు పెట్టడం ఎక్కడా చూడలేదన్నారు. సీఐ భాస్కర్, హరికృష్ణను బూటు కాళ్ళతో తొక్కుతూ పైశాచిక ఆనందం పొందాడని, సీఐ భాస్కర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. ఏపీలో రెడ్ బుక్ పాలనను పక్కనపెట్టకపోతే పోరాటం తప్పదని అన్నారు. అనంతరం సత్తెనపల్లి ఇంఛార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ ఏపీలో రెడ్ బుక్ పాలన సాగుతుందని, హరికృష్ణపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, గతంలో పాలేటి క్రిష్ణవేణిని కూడా ఇలాగే ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సీఐను సస్పెండ్ చేయాలని, సీఐ భాస్కర్‌కు ఇది కొత్త కాదని, కాబట్టి ఆయనపై వెంటనే చర్య తీసుకోవాలన్నారు."హరికృష్ణ తండ్రి ఉప్పుతల యల్లయ్య" మాట్లాడుతూ మా అబ్బాయిని, నన్ను పోలీసులు బలవంతంగా దాచేపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారని, నా కుమారుడిని నా ముందే పోలీసులు చిత్రహింసలు పెట్టారని, కాళ్ళ మీద ఇద్దరు కూర్చుంటే సీఐ, ఇద్దరు పోలీసులు తీవ్రంగా కొట్టారన్నారు. నేను దండం పెట్టి బతిమిలాడినా వదలకుండా కొట్టారని, నేను తట్టుకోలేక పోయానని, అంత దారుణంగా కొట్టారన్నారు."హరికృష్ణ భార్య భార్గవి" మాట్లాడుతూ నా భర్తను పోలీసులు యూనిఫామ్ లేకుండా వచ్చి బలవంతంగా తీసుకెళ్ళి చిత్రహింసలు పెట్టి దారుణంగా కొట్టారని, నా భర్తకు ఏమైనా జరిగితే మా కుటుంబం అంతా రోడ్డున పడతాం అని, ఏ తప్పు చేయని నా భర్తని ఇంత దారుణంగా చిత్రహింసలు పెట్టే అధికారం పోలీసులకు ఎక్కడిదని ప్రశ్నించింది. నాకు ముగ్గురు పిల్లలు, నా భర్తను కాపాడాలని కోరారు.

## సాకరే వారి పెళ్లి కి హాజరైన...
# తెలుగుదేశం పార్టీ నాయకులు

**యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు**

**యాడికి మే 23 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో గల శ్రీరాముల గుడిలో శుక్రవారం జరిగిన పెళ్లికి టిడిపి నాయకులు హాజరు కావడం





జరిగింది. నరసింహ వెడ్స్ శాంతాబాయి వివాహ కార్యక్రమానికి సాకరే కుటుంబం వారి ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి తదితర నాయకులు పెళ్లికి హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు సాకరే శంకరప్ప ఆహ్వానం మేరకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు చింతా నరసింహ ,మెటికల చెన్నయ్య, పల్లా ఆంజనేయులు, టి లక్ష్మీకాంతమ్మ, గాంధీజీ స్కూల్ రామ మోహన్, తదితర సభ్యులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్ల మీ వివాహ బంధం కొనసాగాలని ఆశీస్సులు అందజేయడం జరిగింది.

# మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి

**- జిల్లా రైతు నాయకులు**

**చౌడేపల్లి మే 23 సూర్య న్యూస్:** మామిడి రైతులకు గిట్టు బాటుధర కల్పించాలని జిల్లా కలెక్టరును,రాష్ట్ర హార్టికల్చర్ కమీషనర్ వారికి వేరు వేరుగా వినతి పత్రాలను చిత్తూరు జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగిన మామిడి రైతులకు, గుజ్జు పరిశ్రమల యాజమా న్యాం మధ్యన అవగా హన కార్యక్రమంలో ఏ.ఐ.కే.యం.యస్. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమాపతి నాయుడు మామిడి ఉత్పత్తిదారుల సంఘం తరపున మాట్లాడుతూ మామిడి, ఉద్యాన రైతులకు ప్రాదాన్యత కల్పించి.అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించి మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని జిల్లాలో ప్రధానంగా రైతాంగం ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపుతూ అందులో మామిడి సాగుకు ప్రాధాన్యత ఇవ్వడం వలన రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి 30 శాతం పైగా దిగుబడులను సాధిస్తుంది.అయితే ప్రతి సంవత్సరం ప్రధానంగా తోతాపురికి ధర విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న,చొరవ పలు ప్రతిపాదనలు బుట్ట దాఖలు కావడం షరా మామూలుగా మారుతుంది.దానితో రైతులకు గిట్టుబాటు ధర లేకుండా మామిడి సాగుకు విముఖత చూపిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి మామిడి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చి ఆదుకోగలరని కోరుతున్నాము.ఈ క్రింద డిమాండ్స్ లను వెంటనే అమలుచేయాలని,ఎంతో కాలంలో ఆచరణకు నోచుకోని మామిడి బోర్డును సత్వరమే ఏర్పాటు చేపట్టి.ప్రస్తుత పంటపెట్టుబడులకు అనుగుణంగా కొత్త జీవోను





ప్రవేశపెట్టాలి. తోతాపురికి కిలో 40 రూపాయల ధరను నిర్ణయించాలి.ప్రభుత్వ సబ్సిడీ అందజేయాలి,టేబుల్ వెరైటిలను విదేశాలకు ఎగుమతులను ప్రోత్సహించి.సిండికేట్ లేకుండా గిట్టుబాటు ధరలు కల్పించి మామిడి రైతులను సత్వరమే ఆదుకోవాలని,ఎరువులు,మందులు అతి తక్కువ ధరలకు అందించి.నకిలీ మందులను అరికట్టాలి,అడవి సమీపంలోని రైతులకు ఏనుగులతో పాటు అడవి జంతువుల వలన పంట,ప్రాణ రక్షణ కోసం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు కొరకు అటవి శాఖ అధికారుల ఆమోద మేరకు వంద శాతం పూర్తి సబ్సిడీలతో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రాదాన్యత ఇవ్వాలి.ప్రకృతి వైపరీత్యాల కారణంగా అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి రైతులకు ఎకరాకు 50 వేలు నష్ట పరిహారం చెల్లించి.బీమా ప్రీమియం చేసిన రైతులతోపాటు నష్టమైన రైతులందరికీ నష్టపరిహారం ఇప్పించాలని,మామిడి కాయలు నాణ్యత పెంచేందుకు అనువుగా కవర్లను 75 శాతం సబ్సిడీపై నాణ్యమైన కవర్లను అందజేయాలి.మామిడి సాగును ఉపాధి హామీతో పూర్తి స్థాయిలో అనుసంధానం చేపట్టి మామిడి రైతులకు ప్రాదాన్యత కల్పించాలని,మామిడి పల్ప్ గుజ్జు యజమానుల నుండి టిటిడి వారికి ప్రభుత్వం కొనుగోలు చేసి, దేవాలయాలకు వచ్చే భక్తులకు, అంగన్వాడీ, మధ్యాహ్నభోజన విధ్యార్థులకు పానియాలు,తాండ్రలను అందజేయాలి. మామిడి పరిశోదనా కేంద్రం జిల్లాలో ఏర్పాటు చేసి నూతన వంగడాలను అభివృద్ధి పరిచెందుకు ప్రాదాన్యత కల్పించి పండ్లతోటలను అబివృద్ధి పరచాలి.మామిడి తోటల కొమ్మల కత్తిరింపులు,ఇతర.మైంటైన్స్ కొరకు ఇస్తున్న డబ్బులను రెండు రెట్లు పెంచి ఆరు సంవత్సరాల తోటల నుండి అందరికి వర్తింపజేయాలని జిల్లా కలెక్టరు వారికి,ఏపీ రాష్ట్ర హార్టికల్చర్ కమీషనరు వారికి వినతి పత్రాలను సమర్పించిన వారిలో కోదండ యాదవ్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు.రాజేంద్ర నాయుడు జిల్లా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరిబాబు చౌదరి,కిసాన్ సంఘం జిల్లా కార్యదర్శి రామ్మూర్తి నాయుడు,రైతు సంఘం జిల్లా కమిటీ మెంబర్ మాగంటి గోపాల్ రెడ్డి,రైతు సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు దొరస్వామి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడి చెల్లించుకున్న కాంట్రాక్టర్లు

**మూగజీవుల ఉసురు కొట్టుకుంటున్నా అధికారులు..!**

**ఎన్టీఆర్ బ్యూరో మే 23సూర్య న్యూస్:** జిల్లా లోని తిరువూరు మండలం లోని వావిలాల పంచాయతీ రాజుగూడెం గ్రామంలో వేసవి కాలం దృష్ట్యా మూగ జీవాల దాహర్తి కోసం



పశువులు నీటి తొట్టె నిర్మాణం ఉపాధి హామీ పథకం కింద పశువులు నీటి తొట్టె నిర్మాణం ఉపాధి హామీ కూలీలతో పూర్తి చేసి దాదాపు నెల రోజుల పైనే అవుతుంది మూగ జీవాల దాహర్తి కోసం ఏర్పాటు చేసిన ఆ నీటి తోట్టెలలో నీరు లేవని అధికారులకు మరియు మీడియా వారికి తెలియజేయగా వారు ప్రింట్ మీడియా ద్వారా పేపర్ కు ఇవ్వడంతో మొక్కుబడిగా ఊరిలో ఒక ఫంక్షన్ లో మిగిలిన నీటిని తీసుకు వచ్చి దానిలో నీరు పోశారు నీరు త్రాగడానికి తొట్టెల వద్దకు వచ్చిన ముగ జీవులు తొట్టెలో నీరు అందకపోవడంతో వెను తిరిగి వెళ్లిపోతున్నాయి వీటి నిర్మాణం అధికార పార్టీ నాయకులు కాంట్రాక్టులు కావడంతో వారి కనుసన్నలలో బిల్లులు మాత్రం మంజూరు చేయించుంచుకున్నారు సంభందిత అధికారులు కనీసం క్యాటిల్ షెడ్ వద్ద కు వచ్చి పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవు దీనిపై ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆదర్శ మరియు కస్తూర్బా గాంధీ పాఠశాల లో
# విద్యార్థులు సీట్లు పెంచాలి

**మండల బిజెపి పార్టీ నాయకులు**



**యాడికి మే 23 సూర్య న్యూస్:** మండలంలో ఉండే ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో విద్యార్థినీ, విద్యార్థులకు సీట్లు పెంచాలి అని రాష్ట్ర ప్రభుత్వానికి,జిల్లా విద్య శాఖ అధికారులకు యాడికి బిజెపి మండల శాఖ తరపున కోరడమైనదని మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ తెలిపారు. యాడికి మండలంలో ప్రజలు వ్యవసాయం పైన, వ్యవసాయ కూలీలు , భవన నిర్మాణ కార్మికులు, మరియు ఇతర కూలీలు పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ స్కూల్ లలో చదువుకునే వారంతా విద్యార్థులు అంతా పేద మధ్య తరగతి కుటుంబాల చెందిన వారు అని, నేటి బాలురే రేపటి పౌరులు అని చెప్పుకోవడం జరుగుతుంది, ఈ పాఠశాల లలో విద్యార్థులకు సీట్లు కొరత లేకుండ ఉండాలని సీట్లు పెంచాలి అని, ఆదర్శ పాఠశాల మరియు కస్తూరి బాయి స్కూల్ తెరిచేలోపు విద్యార్థులకు సీట్లు పెంచి,పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు అవకాశం కల్పించాలని విద్యా శాఖ అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. యాడికి మండల బిజెపి కన్వీనర్ వద్ది రాజశేఖర్. జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మురళీకృష్ణ,ఎగ్జిట్ నెంబర్ నాగ శేఖర్, గుండా కృపాకర్ పాల్గొనడం జరిగింది.

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

**31 అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపనలు**

**19 వార్డుల్లో రూ.12.28 కోట్లతో మౌలిక వసతుల కల్పన ...వైజాగ్ తరహా కర్నూలును తీర్చిదిద్దుతాం**

**దశాబ్దాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి ...యస్.ఏ.పి. క్యాంపులో బైపాస్ నిర్మాణానికి శంకుస్థాపన**

**కర్నూలు మే23సూర్య న్యూస్:** నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ టీజీ భరత్ అన్నారు. శుక్రవారం ఆయన కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 19 వార్డుల్లో రూ.12.28 కోట్ల వ్యయంతో 31 అభివృద్ధి పనులకు మంత్రి భరత్, కమిషనర్ యస్.రవీంద్ర బాబు శంకుస్థాపనలు చేశారు. బళ్ళారి చౌరస్తా అంజనేయ స్వామి ఆలయం స్వామి వారిని దర్శించుకొని, అనంతరం గోవులకు ఆహారం తినిపించారు. 1వ వార్డులో రూ.45 లక్షలతో, 3వ వార్డు రూ.40 లక్షలతో, 6వ వార్డులో రూ.35 లక్షలతో, 10వ వార్డులో రూ.30 లక్షలతో, 14, 15వ వార్డుల్లో రూ.45 లక్షలతో, 16వ వార్డులో రూ.18.50 లక్షలతో, 8, 14 వార్డుల్లో రూ.15 లక్షలతో, 15వ వార్డులో రూ.30 లక్షలతో, 13వ వార్డులో రూ.2.22 కోట్లతో, 18వ వార్డులో రూ.15 లక్షలతో, 23, 24వ వార్డుల్లో రూ.50 లక్షలతో, 23వ వార్డులో 1.74 కోట్లతో, 43వ వార్డులో రూ.20 లక్షలతో, 44, 45వ వార్డుల్లో రూ.50 లక్షలతో 48వ వార్డులో రూ.95 లక్షలతో, 49వ వార్డులో రూ.70 లక్షలతో, 42వ వార్డులో రూ.85 లక్షలతో, 46వ వార్డులో రూ.1.30 కోట్లతో సిసి రహదారులు, డ్రైనేజీ కాలువలు, మరుగుదొడ్లు, ఫుట్‌పాత్‌లు, తదితర అభివృద్ధి పనులు అదేవిధంగా రూ.15 లక్షలతో రాజ్‌విహార్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయ ప్రదేశాలలో ఎయిర్ క్వాలిటీ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు స్మారక చిల్డ్రన్స్ పార్కు నందు నూతన 12 షాపులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ప్రధానంగా రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వైజాగ్ తరహాలో కర్నూలు నగరం ఉండేలా అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల కాంట్రాక్టర్లతో చర్చించి వారి సమస్యలు కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చామని, ప్రగతిని పరుగులు పెట్టించేందుకు అందరూ కలిసి రావాలని కోరారు. రానున్న రోజుల్లో కర్నూలు – విజయవాడకు విమాన సర్వీసు ప్రతిరోజూ నడిపేలా కృషి చేస్తామన్నారు. దీంతో పాటు రెండు పైలట్ ట్రైనింగ్ సెంటర్లు కూడా వచ్చాయన్నారు. ఇండియాలో







శంకుస్థాపన చేసిన ప్రతి ఒక్క అభివృద్ధి నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించామన్నారు. అశోక్ నగర్ రైల్వే బ్రిడ్జి వద్ద వర్షం పడితే నీరు నిలిచే సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్లారి చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ఎస్ఏపి క్యాంపు మీదుగా రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, దీని ద్వారా హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలు యస్.ఏ.పి. క్యాంపు మీదుగా కొత్త బస్టాండ్ చేరుకోవచ్చన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాన్ని సరి చేసుకుంటూ చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌ను రూ.2700 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఓర్వకల్లు నుండి విజయవాడకు విమానసౌకర్యం కల్పించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును, ఇండిగో కంపెనీ ప్రతినిధను కోరగా, వారు సానుకూలంగా స్పందించి జూన్ 2 నుండి విమానం సర్వీసులను ప్రారంభిస్తామని చెప్పడం ఉమ్మడి జిల్లా ప్రజలు సంతోషించదగ్గ విషయమన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో భవిష్యత్తులో ఎన్నో పరిశ్రమలు వస్తాయన్నారు. 14 వేల కోట్లతో సెమీ కండక్టర్ల కంపెనీ, ఎలక్ట్రానిక్ వాహనాలు తయారీ కంపెనీ రాబోతున్నాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాజధానికి కచ్చితంగా విమాన సౌకర్యం ఉండాలన్న ఉద్దేశ్యంతో విమాన సర్వీసుల కోసం బలంగా కృషి చేశానన్నారు. పైలట్లు తక్కువ సంఖ్యలో ఉన్నారని, ఈ రంగంలో రాణించేందుకు యువత ముందుకు రావాలని ఆయన కోరారు. అనంతపురం నుండి కర్నూలు వరకు మెగా ఇండస్ట్రియల్ కారిడార్ చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమ రానున్న రోజుల్లో ఎంతో అభివృద్ధి చెందబోతుందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున వస్తాయన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరాభివృద్ధికి నగరపాలక సాధారణ నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సైతం విజయవంతంగా సద్వినియోగం చేసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. మొత్తం రూ.12.28 కోట్ల వ్యయంతో 31 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని, ఇందులో 11 పనులకు రూ.3.59 కోట్లను సాధారణ నిధుల నుండి, మరో 11 పనులకు రూ.5.84 కోట్లను యన్‌క్యాప్ నిధులు, ఇంకో 9 పనులను 15వ ఆర్థిక సంఘం నుండి రూ.2.82 కోట్ల నిధులను ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. నగరంలో అత్యవసర పనులకు ప్రాధాన్యతనిస్తూ, నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కురుబ పరమేష్, షాజహాన్, నిలోఫర్, పుల్లమ్మ, జకీయా ఆక్సారి, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, శివమ్మ, విజయకుమారి, రమనమ్మ, మాణిక్యమ్మ, మల్లికా బేగం, ఇంచార్జ్ యస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ క్రిష్ణలత, శ్రీనివాస్ రెడ్డి, గిరిరాజు, గంగాధర్, మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ మహేష్, స్వాతి, రామ్మోహన్, ఖాసిం, గోవింప్ప, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## అన్యాక్రాంతమైన భూములను, ప్రభుత్వం

# స్వాధీనం చేసుకోవాలి

### రాష్ట్ర అధికార ప్రతినిధి మళ్లీ నిర్మల డిమాండ్

**నెల్లూరు మే 23 సూర్య న్యూస్** : వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లి నిర్మల .కూటమి ప్రభుత్వం




అధికారంలోకి వచ్చి సంవత్సరం ఘడుస్తున్నా కూడా హామీల అమలుకు మనసు రావటం లేదు సంపద సృష్టించి హామీలు అమలు చేస్తామన్న కూటమి ప్రభుత్వం సంపద ఎలా సృష్టించాలో మీరే చెప్పండి అంటున్నారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను, దేవస్థాన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని లేనిపక్షంలో ప్రతిపక్ష వైసార్సీపీ పార్టీ తరపున మేమే చొరవ తీసుకుని ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఆక్రమించబడ్డాయో, ఆ సర్వే నెంబర్ తో సహా చూపిస్తామని చెప్పడం జరిగింది. అదే రోజు నారాయణ అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని చెప్పడం సంతోషం. నారాయణ ఆ భూములను ఎన్ని రోజులలో స్వాధీనం చేసుకుంటారు. వాటిని ప్రజాప్రయోజనాల కోసం ఏ విధంగా ఉపయోగిస్తారు. అనే విషయాన్ని మీడియా ముఖంగా నెల్లూరు నగర ప్రజలకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాము. అయితే నారాయణ మాట మీద మాకు నమ్మకం లేదు ఎందుకంటే బర్మాషియల్ గుంటలో పేదవారి ఇళ్లను ఉన్నఫలంగా ఖాళీ చేయమని చెప్పినప్పుడు నారాయణ స్పందించలేదు. ఉన్నఫలంగా పేదవారి ఇంటిని కాళీ చేయమంటే వారి ఎక్కడికి పోతారని ఆలోచన నారాయణ చేయలేదు. ప్రతిపక్ష పార్టీ నెల్లూరు నగర ఇన్చార్జిగా మా నాయకుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలెక్టర్ ని కలిసి ఉన్నపలంగా ఖాళీ చేయమంటే పేదవారు ఎక్కడికి వెళ్ళలేరని కొంత సమయం ఇప్పించిన ఘనత మా నాయకుడికే దక్కుతుంది. మా నాయకుడిని చూసైనా స్పందించాల్సిన మీరు ఏమాత్రం స్పందించలేదు . పేదవారి ఇళ్లను ఖాళీ చేయించడంలో మీరు చూపిన శ్రద్ధ పెద్దలు ఆక్రమించిన భూములు స్వాధీనం చేసుకోవడంలో చూపలేదు. ఇటీవల కాలంలో మీరు ఇసుకను అక్రమంగా దోచుకుంటుంటే మీ పార్టీ నాయకులు అడ్డుపడితే ఎవరైనా అక్రమ ఇసుకను పట్టిస్తే ప్రైజ్ మనీ ఇస్తానని బహిరంగ మీరు ప్రకటించారు. దానికి స్పందించి అక్రమ ఇసుక రవాణా అని పట్టించిన మీ నాయకుడికి ఇంతవరకు మీరు ప్రైజ్ మనీ ఇవ్వలేదు. అందువల్లనే మీరు మాటమీద నిలబడరేమో అని అనుకుంటున్నాను. అక్రమ ఇసుక వ్యవహారంలో ఎంత దోచుకున్నారో, ఎవరికి ఎంత పంచి పెడుతున్నారో ప్రజలకు తెలియజేయమని నారాయణ ని అడుగుతున్నాను. లేదా ఇసుక దోపిడీని అరికట్టడానికి మీరు తీసుకున్న చర్యలనైనా ప్రజలకు వివరించాలి. దోచుకున్న దాన్ని పంచుకోవడంలో మీ నాయకుల మధ్య మరియు మా పార్టీ నుంచి మీ దగ్గర ప్రయోజనమాశించి వచ్చిన నాయకుల మధ్య విభేదాలు వచ్చి ఒకరి మీద ఒకరు కేసులు పెట్టుకుంటున్నారు. అన్యాక్రాంతతమైన దేవస్థాన భూముల విషయంలో మీ పార్టీ నాయకులే బయటకు వచ్చి ఇవి దేవస్థాన భూములు ఎన్ని కబ్జా చేస్తున్నారో అడ్డుకోమని చెప్పి మీడియా ముఖంగా చెబుతున్నప్పటికీ దిక్కు లేకుండా పోతుంది. మధ్యతరగతి వారు రూపాయి రూపాయి దాచుకొని లేఔట్లలో స్థలాలు కొంటే ఆ లేఔట్ లో యజమానులను మీ నాయకులు ఇబ్బంది పెట్టడం వలన అనేకమంది సామాన్యులు నష్టపోతుంటే మీరు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. మహిళని లక్షాధికారులను చేస్తామని హామీ ఇచ్చిన మీరు ఆ హామీని నిలబెట్టుకోవాలి. మహిళలకు ఇస్తానన్న సంక్షేమ పథకాలన్నీ వెంటనే నెరవేర్చాలి. 60 గృహాలకు ఒకసారి కమిటీని మీరే ఏర్పాటు చేశారు. వారిని అడిగి ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయో తెలుసుకొని వాటిని స్వాధీనం చేసుకోవాలి. ఆ వివరాలన్నీ మీ దగ్గర ఇప్పటికే ఉన్నాయి. అక్రమన గురైన భూములను మీరు స్వాధీనం చేసుకోకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మేమే మీడియా సోదరులను అక్కడికి తీసుకువెళ్లి ఆ భూములను చూపించడం జరుగుతుంది. రేషన్ డోర్ డెలివరీ వాహనాలను నిలిపివేసారు కానీ మధ్యాహ్నం మాత్రం డోర్ డెలివరీ ఇస్తున్నారు. తల్లికి వందనం ఎప్పుడు ఇస్తారో తెలియడం లేదు, గ్యాస్ సబ్సిడీ అమౌంటు ఎవరికి పడుతుందో కూడా తెలియడం లేదు. మోసపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని నెరవేర్చే విషయంలో ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ఎక్కువ మొత్తంలో ఇస్తామని చెప్పి ప్రభుత్వంలోకి వచ్చారు తప్ప మీకటుంబ సొంత ఎజెండా లేదు. గత ప్రభుత్వంలో కొత్త మద్యం బ్రాండ్లు పెట్టారని గగ్గోలు పెట్టిన తెలుగుదేశం నాయకులు ఇప్పటి కూటమి ప్రభుత్వంలో ఎటువంటి మద్యమమ్ముతున్నారో అది తాగిన తర్వాత జిల్లాలో క్రైమ్ రేటు ఎంత పెరిగిందో ఎన్ని హత్యలు జరిగాయో చూసుకోవాల్సిన అవసరం ఉంది.

## రూ.2.05 కోట్ల విలువ చేసే

# స్వచ్ఛ వాహనాలు ప్రారంభం

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

### కూటమి వచ్చాకే అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్న ఎమ్మెల్యే


**అనంతపురం** :- నగరపాలక సంస్థలో రెండు కోట్ల 5 లక్షల రూపాయల విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామితో కలసి



అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. ఎన్.క్యాప్, స్వచ్ఛ ఆంధ్ర, జనరల్ ఫండ్స్ నిధులతో 2 స్వీకింగ్ మిషన్లు, ఎన్ఫోర్స్మెంట్ వెహికల్, లాడర్, డస్ట్ ను తగ్గించే స్ప్రింక్లర్ వెహికల్స్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నగరపాలక సంస్థను కేవలం 11 నెల్లోనే గాడిలో పెట్టినట్టు తెలిపారు. గత ఐదేళ్లలో కనీసం చిన్న డ్రైన్ తీయలేదని, రోడ్లు, కాల్వలు నిర్మించలేదని విమర్శలు చేశారు. గత ఐదేళ్లలో నగరంలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా కనిపించిందన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వాసుపత్రిలో మల్టీ లెవెల్ పార్కింగ్ కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మరోవైపు పిపిపి మోడల్ లో అనంతపురం మార్కెట్ ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు జనరల్ ఫండ్స్ తో నగరంలో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జనబలం బాబా, లాలెప్ప, మున్సిపల్ అధికారులు షాకీర్, చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు

**ధర్మవరం మే 23 సూర్య న్యూస్**: 650–2 సర్వే నెంబర్ పై న్యాయం జరిగేంత వరకు మా పోరాటాలు ఆపము అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, ఏఐటియుసి, కార్మిక సంఘం, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషియన్ కార్మికులు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షను నాలుగవ రోజు చేపట్టారు. ఈ దీక్షలను ప్రారంభించిన చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగమయ్య సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు ఆధ్వర్యంలో జరిగింది.ఈ రిలే దీక్షల కార్యక్రమానికి మద్దతు తెలపడానికి చేతి వృత్తుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి , ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు నాగప్ప , చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ గారు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పోతులయ్య కార్మికులకు మద్దతు తెలిపారు. అనంతరం ఏ ఐ టి యు సి, కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, మాట్లాడుతూ పట్టణంలో గత రెండు నెలలుగా ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషియన్ కార్మికులు 650–2,సర్వేనెంబర్ లో వారికి జరిగిన అన్యాయం గురించి విచారణ చేపట్టాలని కార్మికులు చేస్తున్న ఉద్యమాల ను రెవిన్యూ అధికారులు నీరు కార్చే విధంగా నిర్లక్ష్యంగా







వ్యవహరిస్తున్నారు అని మండిపడ్డారు. కార్మికులు రెవిన్యూ ఆఫీసుకు ఎప్పుడు వెళ్లినా వారికి సరైన సమాధానం చెప్పకుండా ఆర్డీవో నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తున్నారు అని తెలిపారు.నాలుగు రోజులుగా ప్లంబర్స్ ఎలక్ట్రిషన్స్ కార్మికులు రిలే దీక్షలు చేస్తున్న ఆర్డీవో ఎటువంటి స్పందన లేకుండా కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరించడంలో అంతరాయం ఏమిటో అర్థం కావడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకి, కబ్జాకోరులకి రెవిన్యూ అధికారులు అండగా ఉంటూ కార్మికులకు అన్యాయం చేసే విధంగా ప్రవర్తిస్తున్నారు అని తెలిపారు. ఇది ఇలాగే కొనసాగితే కార్మికులను ప్రజాసంఘాల నాయకులను, మేధావులను, అఖిలపక్ష పార్టీ నాయకులను, అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని కార్మికులకు న్యాయం జరిగేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అంతేకాకుండా కార్మికులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, మసూద్,రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర, చిన్న, జనార్దన్, మరియు మహిళా సమాఖ్య నాయకులు, లలితమ్మ లింగమ్మ ఈరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కడప వేదికగా జరగనున్న మహానాడు

# చరిత్ర పుటలలో నిలిచిపోతుంది

### కోటి సభ్యత్వాల చరిత్ర కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ

**ఎన్టీఆర్ బ్యూరో మే 23 సూర్య న్యూస్** : జిల్లా లోని కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఆదేశానుసారం మండల తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా తెలుగు దేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కంచికచర్ల మరియు వీరులపాడు మండల తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలను నిర్వహించడం జరిగినది. కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) ను తెదేపా నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.వీరులపాడు మండల అధ్యక్షుడుగా కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్ ను తెదేపా నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) మరియు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్ తమ పై నమ్మకంతో తెలుగుదేశం పార్టీ మరలా మండల అధ్యక్షులుగా నియమించినందుకు విశ్వాసంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, అహర్నిశలు శక్తివంచన లేకుండా పార్టీ కోసం కష్టపడతామని రేపు కడపలో జరుగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడును విజయవంతం చేయడానికి కృషి చేస్తామని తెలియజేస్తూ మాజీ మంత్రివర్యులు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం రఘురాం ,విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాద్ (చిన్ని) కి,ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు నూతనంగా ఎన్నిక కాబడిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులను శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలను తెలియజేశారు.

## కుంగిన బ్రిడ్జి - ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**హొలగుంద మే 23 సూర్య న్యూస్**: మండలంలోని కోగిలతోట గ్రామ సమీపంలో ఉన్న చిన్న చెరువు వద్ద ఉన్న బ్రిడ్జ్ మధ్యలో కుంగింది. దీంతో ఆ దారిలో వెళ్లే ప్రయాణికులకు ఇది ఇబ్బందికరంగా మారింది. రాత్రి వేళల్లో ఎవరైనా ఈ బ్రిడ్జి గుండా ప్రయాణం చేసేటప్పుడు దారి మధ్యలో పెద్ద గుంతపడి ఉండటంతో ఏదైనా ప్రమాదాలు జరగవచ్చునని ప్రయాణికులు వాపోతున్నారు. అంతేకాకుండా



గతంలో ఇదే చోట ఎంతోమంది టూవీలర్ బైకుల నుండి క్రింద పడిన సందర్భాలు కూడా ఉన్నాయని వారు చెబుతున్నారు. అయితే వర్షాకాలం కావడంతో గుంతలో నీరు నిలబడి ప్రయాణానికి ఇబ్బందిగా మారిందని ఇప్పటికైనా సదరు అధికారులు స్పందించి బ్రిడ్జిపై పడిన గుంతను పూడ్చి విడుచుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు ప్రయాణికులు అంటున్నారు.

# తూర్పు గోదావరిలో నైట్ పెట్రోలింగ్

### - మద్యం షాపులు, బార్లపై కఠిన నిఘా

**టోల్ ఫ్రీ నంబర్ 14405కి కాల్ చేయాలని అధికారులు**

**రాజమహేంద్రవరం (సిటీ )మే 22సూర్య న్యూస్**: జిల్లాలో మద్యం షాపులు, రెస్టారెంట్ అండ్ బార్లు ప్రభుత్వం విధించిన నిబంధనల మేరకు పనిచేస్తున్నాయా లేదో చూసేందుకు ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ శాఖ నైట్ పెట్రోలింగ్ చేపట్టింది. రాజమహేంద్రవరం ఆధ్వర్యంలోని అన్ని ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని షాపులు, బార్లలో అధికారులు రాత్రిపూట తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాపులు సమయపాలన పాటిస్తున్నాయా, ఎంఆర్పీకి మించి అమ్మకాలు జరుగుతున్నాయా, అనధికార సిట్టింగ్లు ఉన్నాయా అనే విషయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే షాపుల పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు వంటి అంశాలు పరిశీలించారు. ప్రతి కానిస్టేబుల్కు 3 నుంచి 4 షాపుల బాధ్యతలు అప్పగించగా, ఈ కార్యక్రమాన్ని సబ్ఇన్స్పెక్టర్లు, ఇన్స్పెక్టర్లు, సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.నిబంధనల అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు "ఎక్సైజ్ ఐ" అనే మొబైల్ అప్లికేషన్ను త్వరలో ప్రారంభించనున్నారు. ఈ యాప్ ద్వారా మద్యం షాపులు, బార్లలో జరుగుతున్న కార్యకలాపాలపై నేరుగా నిఘా పెట్టవచ్చు. ఈ నైట్ పెట్రోలింగ్ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు కూడా పాల్గొని సిబ్బంది పనితీరును సమీక్షించారు. ప్రజల్లో ఎవరైనా మద్యం షాపులు, బార్లలో నిబంధనల ఉల్లంఘనలను గమనించినట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 14405కి కాల్ చేయాలని తెలియజేశారు.

# నిఘా విభాగం సోదాలు

**మహానంది మే23సూర్య న్యూస్**: మండలంలో నిఘా విభాగం సోదాలు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం. అనుమానిత వ్యక్తులకు సంబంధించి ఇళ్లలో సోదాలు చేసినట్లు తెలిసింది. వారి వివరాలు ఆరా తీసినట్లు సమాచారం. గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న పరిణామాల రీత్యా ప్రత్యేక నిఘా విభాగం సోదాలు చేసినట్లు తెలుస్తుంది. మండలంలోని వివిధ గ్రామాల్లో అనుమానితుల వివరాలు గోప్యంగా సేకరిస్తున్నట్లు సమాచారం. ఎప్పుడూ లేని విధంగా మండలంలో నిఘా ప్రత్యేక విభాగం సోదాలు చేపట్టడం చర్చనీయాంశంగా మారడం ప్రాధాన్యత సంతరించుకున్నట్లు తెలుస్తుంది .అనుమానితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు సమాచారం. సోదాలు కూడా అత్యంత రహస్యంగా చేపట్టినట్లు సమాచారం.

## మండల పాత్రికేయ సంఘం అధ్యక్షులు గంగులప్ప గారు నూతన ప్రవేశం

**విచ్చేసిన తెలుగుదేశం నాయకులు**

**నల్లమాడ** : సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్ల మాడ పాత్రికేయ అధ్యక్షులు సూర్య విలేకరి బత్తెల్లి గంగుల ప్ప గృహప్రవేశం చేశారు, నల్లమాడ మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు విచ్చేసి సత్యనారాయణ వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తాంబూలాలు స్వీకరించి...విందు ఆరగించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,కొట్లో మంజూరెడ్డి, ఎం హరిబాబు, రిపోర్టర్ గంగాధర్, డైరెక్టర్ నరసింహులు, ఎం రవి కుమార్, గడ్డం తేజ, కేశవరెడ్డి, బి కె మంజునాథ రెడ్డి, డి హనుమంత రెడ్డి,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు విచ్చేశారు.


# మనందరిదీ తెలుగుదేశం కుటుంబం


### మనందరిదీ ఒకటే కుటుంబం.. ఉమ్మడి కుటుంబం

### రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన సత్తా సీఎం కే ఉంది...ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు.

### ప్రతి ఒక్కరూ కలసికట్టుగా ముందుకు సాగాలి...నాయకులు, కార్యకర్తలకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది

**నెల్లూరు మే 23 సూర్య న్యూస్** : తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కుటుంబం అని, ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు సాగుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు కసుమర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన నెల్లూరు పార్లమెంటు మహానాడు సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. భారీగా తరలి వచ్చిన కార్యకర్తలు నాయకులు అభిమానులతో విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ కిటకిటలాడింది. పసుపు జెండా రెపరెపలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలతో పార్టీ నాయకులు, కార్యకర్తలతో మహానాడు ప్రాంగణం జాతరను తలపించింది. ముందుగా పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మంత్రి పొంగూరు నారాయణ, మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ





సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని పెంచిన గొప్ప వ్యక్తి ఎన్టీ రామారావు ని, ప్రపంచంలోనే తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు కి దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టకాలంలో చాలా ఇబ్బందులు పడ్డారని, అలాంటి వారికి ఎంపీగా తప్పకుండా అండగా నిలబడతానన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త పాత నాయకుల కలయికతో పార్టీ ముందుకు సాగాలన్నారు. ఒక్క క్షణం తీరిక లేకుండా కష్టపడి పని చేసే ప్రతి సీఎం చంద్రబాబు నాయుడు దని అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ అటు కేంద్రం నుంచి నిధులు తీసుకువస్తున్నారన్నారు. త్వరలోనే తల్లికి వందనం అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అమలు చేయనున్నారని చెప్పారు. గుంటలరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. భవిష్యత్తులో నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింత ముందుకు సాగుతుందని వెల్లడించారు.